RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 211 పేజీలు:08 శనివారం17 జనవరి2026




## నిరుద్యోగుల కుటుంబాల్లో

# వెలుగులు

### త్వరలోనే భారీగా ఉద్యోగాల భర్తీ..

ప్రజా గొంతుక డెస్క్ త్వరలోనే అన్ని శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ల పాలనలో నిరుద్యోగులు ఎదుర్కొన్న ఇబ్బందులను, ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యాల గురించి వివరించారు.'ఉపాధి హామీ కూలీ పనులు చేస్తూ, ఎంతో కష్టపడి తమ పిల్లలను చదివించిన తల్లిదండ్రుల కల ఈరోజు నెరవేరింది' అని ముఖ్యమంత్రి భావోద్వేగంగా పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం సర్వం ధారపోసిన తల్లిదండ్రులను ఉద్యోగం వచ్చాక కంటికి రెప్పలా చూసుకోవాలని అభ్యర్థులకు సూచించారు. నిరుద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపడమే ఈ ప్రజా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. 2014 నుంచి 2024 వరకు పదేళ్ల పాటు పాలించిన వారు నిరుద్యోగుల సంక్షేమం గురించి ఏనాడూ ఆలోచించలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క గ్రూప్-1 నియామకం కూడా చేపట్టలేదని.. అర్హత లేని వ్యక్తులకు టీజీపీఎస్సీలో కీలక బాధ్యతలు అప్పగించి వ్యవస్థను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. పదేళ్ల పాటు ఓపిక పట్టిన యువత, అవినీతి ప్రభుత్వానికి చరమగీతం పాడి, ప్రజా ప్రభుత్వానికి పట్టం గట్టారని ఆయన గుర్తు చేశారు.






## ముంబై ఎన్నికల విజయంపై

# మోడీ ట్వీట్

ప్రజా గొంతుక డెస్క్ ముంబై, మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలలో భారీ విజయం నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బిజెపి నేతృత్వంలోని మహాయుతి కూటమిని అభినందించారు. ఎన్నికలకు వెళ్ళిన మహారాష్ట్రలోని 29 మునిసిపల్ కార్పొరేషన్లలో బిజెపి-శివసేన సంకీర్ణం 24 చోట్ల ఆధిక్యంలో ఉంది లేదా గెలుస్తోంది. మరోవైపు హెూరాహెూరీగా పోరాడుతున్నట్లు కనిపించిన థాక్రే సోదరులతో పాటు పవార్ కుటుంబం కూడా చతికిలపడ్డాయి. ఇవాళ సాయంత్రానికి ఫలితాల ట్రెండ్స్ క్లీన్ స్వీప్ ఖాయమని తేల్చేయడంతో ప్రధాని మోడీ ట్వీట్ చేశారు.




## కాకినాడకు భారీ ప్రాజెక్టు

ప్రజా గొంతుక డెస్క్ కాకినాడకు భారీప్రాజెక్టునుప్రకటించారు.కాకినాడలో భారీ పెట్టుబడి రానున్నట్టు ఆయన తెలిపారు. ఏకంగా 10 బిలియన్ డాలర్ల (రూ. 90,75,85,000,000) ప్రాజెక్టు త్వరలోనే కాకినాడలో ఏర్పాటు కానున్నట్టు ఆయన వివరించారు. ఇది కాకినాడ ముఖ చిత్రాన్ని మార్చే ప్రయత్నమని పేర్కొన్నారు.రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వంపనిచేస్తోందని మంత్రి నారా లోకేష్ తెలిపారు.

## ఆన్‌లైన్ ద్వారా ఇంటికే మేడారం ప్రసాదం..

ప్రజా గొంతుక డెస్క్ టీజీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. మేడారం వెళ్లలేని భక్తులకు బంగారం ప్రసాదం టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా తమ ఇంటి వద్దకే చేర్చే సేవలను అందుబాటులోకి తీసుకురానుంది. దేవాదాయ శాఖ సహకారంతో ఈ సేవలను ప్రారంభిస్తుంది. మేడారం అమ్మవార్ల బంగారం ప్రసాదం ప్యాకెట్లో దేవతల ఫోటోతో పాటు బెల్లం, పసుపు కుంకుమ వస్తువులు అందిస్తారు.బంగారం ప్రసాదం ప్యాకెట్ పొందాలనుకునే భక్తులు రూ.299 చెల్లించాల్సి ఉంటుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు



# సీఎంకు అన్నీ కలిసొస్తున్నాయి



ప్రజా గొంతుక డెస్క్ హరీష్ రావు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నిర్మించిందేం లేక కేసీఆర్ పూర్తి చేసిన ప్రాజెక్టులు, నిర్మాణాలకు రిబ్బన్ కట్ చేయడమే పనిగా పెట్టుకున్నారు. కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు అన్నట్లు.. సీఎం పదవి కలిసొచ్చిన రేవంత్ రెడ్డికి కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులు, ఉద్యోగ నియామకపత్రాలు రెడీ మేడ్‌గా తయారై ఉన్నాయి. తట్టెడు మట్టి తీసింది లేదు, ఒక్క ఇటుక వేసింది లేదు అయినా చనాకా కొరటా, సదర్మాట్ బ్యారేజీలను తామే పూర్తి చేసినట్లు గొప్పలు చెప్పుకున్న నేటి మీ సభ మీరు చెప్పినట్లే.. చరిత్రలో నిలబడుతుంది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఆర్థిక సాయం అందజేత

వలిగొండ జనవరి 16 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలం దాసిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన కొమ్ము నరసింహ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది వారి కుటుంబానికి దాసిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ కొమిరెల్లి సరిత సంజీవరెడ్డి  100కేజీల బియ్యం బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 14 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దాసిరెడ్డిగూడెం సర్పంచ్ రాపోలు గోపి బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దంతూరి నరేష్ కుమార్ వార్డు మెంబర్ కునపురి శ్రీశైలం సీనియర్ నాయకులు అప్పిడి వెంకట్ రెడ్డి నారి సత్తయ్య కునపురి వీరస్వామి రావుల మల్లారెడ్డి రామకృష్ణ సాయికిరణ్ రాసురి నాగేష్  కునపురి శ్రీను దుర్గాప్రసాద్ దంతూరి రాజేంద్రప్రసాద్ పాలోజు శంకరాచారి రాపోలు నరేష్ స్వామి రాజ్ బంగారపు మణికంఠ అశోక్ కందుల శంకరయ్య బాలయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మనిషి బ్రతికి ఉన్నప్పుడు ఆదుకోని- జనలు





ప్రజా ప్రతినిధులు రాజు నాయక్ ఆవేదన జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ప్రజా గొంతుక తెలుగు దినపత్రిక రిపోర్టర్ గుగులోతు రమేష్ నాయక్జనవరి 16 చిల్పూర్ మండలం కొండాపూర్ గ్రామ పంచాయతీ  పరిధిలో గల ఎర్రకుంట తండాకు చెందిన రాజు నాయక్ %రామోజీ మాట్లాడుతూ తన కళ్ల నరాల బలహీనత గురించి  కంటి చూపు రావడానికి ఎన్ని ప్రయత్నాలు చేసిన విఫలం జరిగేలా పని చేస్తున్నా ప్రభుత్వ ఉద్యోగులు  ఉ దాతలు కావచ్చు ప్రజా ప్రతినిధులు ఒకరోజు నాకోసం టైం కేటాయించి  పట్టించుకోవాలి నాకు ఇప్పుడు 50 సంవత్సరాలు కానీ ఎవరు స్పందించకపోవడం  చాలా బాధాకరమనీ నేను గత 30 సంవత్సరాల క్రితం టిడిపి ప్రభుత్వ హయాంలో నేను తండకు వార్డ్ మెంబర్ గా పని చేశాను అలాగే నా చేతుల పై ఎన్నో సేవా కార్యక్రమాలు   తండాకు చేశాను ఈ చేతులతో ఎంతోమందికి కొత్త జీవితాన్ని ప్రసాదించాను అలాంటిది ఇప్పుడు నా కోసం దాతలు ఎవరు ముందుకు రాకపోవడం చాలా దురదృష్టమని కనీసం ఇప్పుడైనా ప్రజాప్రతినిధులు కావచ్చు డాక్టర్లు కావచ్చు దాతలు కావచ్చు ఎవరైనా ముందుకు వచ్చి నన్ను ఆదుకోవాలని వేడుకుంటున్నాననీ ఉనాకు ఎవరైనా కళ్ళు ప్రసాదిస్తే నేనే 10 మందికి అన్నం పెడతానని ఆవేదనతో అంటున్న రాజు నాయక్



# సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు.

నిర్వహించిన పోతారం గ్రామ సర్పంచ్ పుట్ట వినోద మహేందర్.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 16: మెదక్ జిల్లా. మనోహరాబాద్ మండలం, పోతారం గ్రామ సర్పంచి పుట్ట వినోద మహేందర్ ఆధ్వర్యంలో గ్రామంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని తన సొంత డబ్బులతో నిర్వహించి, పోటీలో సుమారుగా 120 పాల్గొన్న మహిళలకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. మొదటి బహుమతి 5000 విలువ గల ప్రెజర్ కుక్కర్, రెండో బహుమతి 3000 విలువ గల ప్రెజర్ కుక్కర్, మూడవది బహుమతి 2000 విలువ గల ప్రెజర్ కుక్కర్, గ్రామ సర్పంచ్ పుట్ట వినోద మహేందర్ అందజేయడం జరిగింది. అలాగే పోటీలో పాల్గొన్న ఆడపడుచుల ప్రతి ఒక్కరికి చీరలను బహుమతులుగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు,మరియు గ్రామ ఆడపడుచులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత క్రీడల పట్ల ఆసక్తి కనపరచాలి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 16: మెదక్ జిల్లా. మనోహరాబాద్ మండలం, పోతారం గ్రామంలో పిపిఎల్ సీజన్ 4 గ్రామ సర్పంచ్ పుట్ట వినోద మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.



క్రికెట్ పోటీలో మొదటి బహుమతి సాధించిన బజరంగ్దళ్ యూత్ టీం, రెండవ బహుమతి రెబల్ యూత్ టీంకు అందజేయడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ క్రీడాకారులకు తన వంతు సహాయక సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, యువత క్రీడల పట్ల ఆసక్తి కనపరిచి గ్రామానికి జిల్లాకు పేరు అఖ్యాతలు తేవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇమ్మడి దుర్గమ్మ,గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు, గ్రామ యువకులు,గ్రామ పెద్దలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా  బీజేపీ నాయకులు భరత్ సింహ రెడ్డి జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్  జనవరి 16 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ కార్యాలయం కుత్బుల్లాపూర్ గ్రామంలో వద్ద నిర్వహించిన జన్మదిన వేడుకల్లో వివిధ కాలనీల సభ్యులు, కుల సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేసారు.తనకు జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి.



# గ్రామపంచాయతీ ఏర్పాటుకై

## మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ప్రత్యేక కృషి..

మర్యాదపూర్వకంగా కలిసిన లాల్ సింగ్ తండా సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్.  కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: హైదరాబాద్ లో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన కుల్కచర్ల మండలం లాల్ సింగ్ తండా సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్.ఈ సందర్భంగా మాట్లాడుతూ తండలను గ్రామపంచాయతీ ఏర్పాటు చేయడం కొరకై హర్నిశలు కృషి చేశారని అన్నారు.ఇప్పటికి గ్రామ పంచాయతీలో అభివృద్ధి దిశగా నడిచే విధంగా తన వంతుగా ఎప్పుడు ముందుంటానని ఈ మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీకి అభివృద్ధి ప్రకారంగా సహాయ సహకారాలు అందించాలని గ్రామ సర్పంచ్ కోరారు.ఇందులో భాగంగా గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్ సింగ్ నాయక్ పాల్గొన్నారు.

# కొత్తకొండ జాతరలో పారిశుధ్యానికి పకడ్బందీ చర్యలు:




ఎంపీడీఓ వీరేశం ప్రజాగొంతుక భీమదేవరపల్లి:-  ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొత్తకొండ జాతరను పురస్కరించుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీఓ వీరేశం తెలిపారు. జనవరి 13 నుండి 18వ తేదీ వరకు జరిగే ఈ జాతర కోసం ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పారిశుధ్య నిర్వహణను పర్యవేక్షించేందుకు జాతర ప్రాంగణాన్ని మొత్తం 3 జోన్లుగా మరియు 9 సెక్టార్లుగా విభజించమని తెలిపారు. ఈ పనులను పర్యవేక్షించేందుకు నలుగురు ఎంపీఓలు, ఒక డిఎల్పీఓ, 40 మంది పంచాయతీ కార్యదర్శులు విధుల్లో ఉన్నారని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 70 మంది, మధ్యాహ్నం 70 మంది చొప్పున పారిశుధ్య సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో పని చేస్తున్నారని తెలిపారు. జాతర పరిసరాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం,  క్రమం తప్పకుండా బ్లీచింగ్ చల్లడం  దుమ్ము లేవకుండా వాటరింగ్ చేయడం వంటి చర్యలు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.షాపుల యజమానులు తమ వద్ద చేరిన చెత్తను బయట వేయకుండా, గ్రామ పంచాయతీ ట్రాక్టర్లలోనే వేయాలని కోరారు. భక్తులందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో సహకరించాలని విన్నవించారు. ఈ జాతర ముగిసే వరకు (18వ తేదీ) సిబ్బంది అందరూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని ఎంపీడీఓ స్పష్టం చేశారు..



# రాజపేట తండాలో హల్ చల్ కత్తులతో కర్రలతో పరస్పర దాడులు:

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలం రాజుపేట తండాలో సంక్రాంతి పండుగ సందర్భంగా సౌండ్ బాక్సువిషయంలో తలెత్తిన వివాదం కత్తులతో కర్రలతో దాడి గురువారం రాత్రి రాజుపేట తండాలో జరిగింది. మండలానికి కూత వేట దూరంలో ఉన్న రాజుపేట తండా లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని, కొందరు యువకులు మారగోని  చిన్న నరసింహ ఇంటి డాబా పై సౌండ్ బాక్సులు పెట్టుకొని నృత్యం చేస్తున్నారు .అదే గ్రామానికి చెందిన యువకులు తమకు ఇబ్బంది కలుగుతుందని సౌండ్ నిలిపివేయాలని పందుల శ్రీకాంత్ చెప్పాడు. దీంతో ఇరువర్గాల   మధ్య మాట మాట పెరిగి కత్తులతో కర్రలతో పరస్పర దాడులు చేసుకున్నారు. రాజపేట తండా గ్రామస్తులు పోలీసులకుఅందించిన సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను మర్రిగూడ మండల 30 పడకల ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు సూచన మేరకు హైదరాబాద్ కు తరలించారు. గతంలో జరిగిన గొడవల కారణంగానే యువకులు ఈ దాడులకు పాల్పడినట్లు సమాచారం.

# సర్పంచులకు శిక్షణా కార్యక్రమం:

ఎంపీడీవో వీరేశం.. ప్రజాగొంతుక భీమదేవరపల్లి:- హన్మకొండజిల్లా భీమదేవరపల్లి మండలంలోని సర్పంచులకుహసన్పర్తిలోని ప్రాంతీయ గ్రామీణాభివృద్ధి శిక్షణ సంస్థ నందు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వీరేశం తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం ఈ నెల 19 (సోమవారం) ప్రారంభమై 23 (శుక్రవారం) వరకు ఐదు రోజుల పాటు కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు శిక్షణ తరగతులు జరుగుతాయని తెలిపారు. గ్రామ పంచాయతీల నిర్వహణ, అభివృద్ధి పనుల పర్యవేక్షణ, ప్రభుత్వ పథకాల అమలుపై ఈ శిక్షణలో అవగాహన కల్పించనున్నట్లు ఆయన వెల్లడించారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి

### దేవస్థానంలో ఘనంగా కనుమ వేడుకలు

నందీశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు.ప్రజాగొంతుక భీమదేవరపల్లి:- హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో శుక్రవారం కనుమ పండుగను పురస్కరించుకొని వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి వాహనమైన నందీశ్వరునికి (బసవన్న) విశేష అభిషేక పూజలు నిర్వహించారు.సంక్రాంతి పండుగ ముగింపు రోజైన కనుమ సందర్భంగా, తెల్లవారుజాము నుంచే అర్చక స్వాములు నందీశ్వరునికి పంచామృతాలతో, గంగాజలంతో శాస్త్రోక్తంగా అభిషేకం చేశారు. అనంతరం నందీశ్వరుడిని పుష్పాలతో అలంకరించి ప్రత్యేక హారతులు సమర్పించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి పి. కిషన్ రావు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ అశోక్ ముఖర్జీ,ఆలయ ప్రధాన అర్చకులు, సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ సమ్మక్క-సారలమ్మ జాతర బ్రహ్మోత్సవాల(జాతర) టెండర్ కం బహిరంగ వేలం.

ప్రజగొంతుక భీమదేవరపల్లి:- హనుమకొండ జిల్లా,భీమదేవరపల్లి మండలం,ముల్కనూర్ శ్రీ సమ్మక్క-సారలమ్మ బ్రహ్మోత్సవాలు(జాతర) ఈ నెల 28-01-2026 నుండి 31-01-2026 వరకు జరుగనున్నాయి.ఈ బ్రహ్మోత్సవాల(జాతర)కు సంబంధించి వివిధ సేవా,వాణిజ్య విభాగాల నిర్వహణ కోసం దేవస్థానం అధికారులు టెండర్ కం బహిరంగ వేలాన్ని నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈనెల 19వ తేదీ ఉదయం 10:00 గంటలకు ముల్కనూర్ గ్రామపంచాయతీ లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల ఈ వేలం పాటలో పాల్గొనాలని కోరారు..

## ఖుదాబక్షి పల్లి గ్రామంలో పి ఎస్ ఆర్

### యువసేన ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు

ముగ్గుల పోటీలో ప్రతిభ చూపిన మహిళలకు బహుమతులు అంద జేసిన మాజీ జెడ్పిటిసి పాశం సురేం దర్ రెడ్డి .ప్రజాకంతక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ)మర్రిగూడ మండలం ఖుదాబక్షి పల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా ఖుదాబక్షి పల్లి గ్రా మంలో పీఎస్ఆర్ యువసేన ఆధ్వ ర్యంలో ముగ్గుల పోటీలు ఘ



నంగా నిర్వహించారు మహిళలు పోటీపడి మరి రకరకాల ముగ్గులు వేసితన ప్రతిభను చూపారు ముగ్గుల పోటీల్లో ప్రతిభ చూపిన మహిళలందరికీ మర్రిగూడ మండలం మాజీ జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి ఖుదాబక్షి పల్లి గ్రామ సర్పంచ్ పందుల జయలక్ష్మి పాండుగౌడ్ బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటి సి పాశం సురేందర్ రెడ్డి మాట్లాడు తూ సంక్రాంతి సంబరాలు భాగంగా ముగ్గుల పోటీ నిర్వహించడం మహిళ లు పెద్దఎత్తున పాల్గొని సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా జరు పుకోవడం చాలాసంతోషంగా ఉంది అని అన్నారు.ఈకార్యక్రమంలో ఉ ప సర్పంచ్ షబ్బీర్ ,వార్డు సభ్యులు ఉరిపక్క రజిత , జంగయ్య ,అరగంటి అరుణ ,వెంకటయ్య, చింతలరామేశ్వరి, నిరంజన్, ఎండి అక్రమ్బిజావేద్ ఆంబోత్ ,మేతరి యాదయ్య, నర్సింగ్ గణేష్ ,పౌనిక ,చంటి నాయక్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోత రాజు ఆంజనేయులు, తోకల నరేష్, ఐతగౌని జంగయ్య , మైలారపు గిరి ,మాధగోని వెంకటేష్, ఐతగోని జీవన్, మాధగోని శ్రీశైలం గ్రామం లోని పెద్దలు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మెంతా తుఫాన్ ప్రభావిత

### ప్రాంతాలలో పర్యటించిన కేంద్ర బృందం...

క్షేత్రస్థాయిలో అంచనా వేసిన కేంద్ర హెూమ్ మంత్రిత్వ శాఖ సంయుక్త డైరెక్టర్ గయా ప్రసాద్...ప్రజా గొంతుక భీమదేవరపల్లి:- మెంత తుఫాను దాటికి నష్టం ప్రాంతాలను స్థాయిలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర హెూమ్ మంత్రిత్వ



శాఖ సంయుక్త డైరెక్టర్ గయా ప్రసాద్ బృందం శుక్రవారం భీమదేవరపల్లి మండలంలో పర్యటించారు... ఈ సందర్భంగా భీమదేవరపల్లి మండలంలోని కొప్పూర్, విశ్వనాథ్ కాలనీ లో జరిగిన నష్టాన్ని అంచనా వేశారు.. ఈ సందర్భంగా రెండు గ్రామాలలో తీవ్ర వర్షానికి నష్టపోయిన నీట మునిగిన పంట వివరాలు, దెబ్బతిన్న రోడ్లు, గాలివానకు కూలిపోయిన ఇండ్ల వివరాలు, మృతి చెందిన పశువుల వివరాలు, సంబంధించిన అంశాలపై అధికారుల వద్ద వివరాలు సేకరించి నమోదు చేసుకున్నారు.. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందంతోపాటు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, జిల్లా అదనపు కలెక్టర్ నెమరుకొమ్ముల రవి, డివిజనల్ ఆఫీసర్ సుమ, భీమదేవరపల్లి తహసిల్దార్ రాజేష్, ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు..



## ప్రజా దర్బార్ దినపత్రిక ఆవిష్కరణ

– జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ.

జోగులాంబ గద్వాల జిల్లా లోని కలెక్టర్ కార్యాలయంలో నేడు ప్రజా దర్బార్ దినపత్రిక క్యాలెండర్ అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పత్రికా రంగంలో సమాజానికి మరియు ప్రజలకు మధ్య అనుసంధానంతో కీలక పాత్ర పోషి స్తుందని అన్నారు. మరియు జిల్లాలో ప్రజా దర్బార్ దినపత్రిక దిన దినాన అభివృద్ధి చెందాలని ఆయన మన స్ఫూర్తిగా కోరారు.

## బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ లు మైబు సింగ్ రాథోడ్ ఉమా మోహన్ నాయక్.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 16 జనవరి 2026. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం లో బీటీ రోడ్డును చెరువు కొమ్ము తండా మాణిక్యం తండా సర్పంచులు మైబు సింగ్ రాథోడ్ ఉమా మోహన్



నాయక్ లు కలిసి ప్రారంభించారు.ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆశీస్సులతో చెరువు కొమ్ము తండా నుండి 16 చింతల గ్రామం నక్కల గుట్ట వరకు ఐటిడిఎ ద్వారా మంజూరి అయిన బీటీ రోడ్డు సుమారు 96 లక్షల రూపాయలతో 1200 మీటర్ల రోడ్డుని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ , ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తుందని , గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం గ్రామాలను నిర్లక్ష్యం చేసిందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సునీత , వీరన్న నాయక్ , గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సు నాయక్ , రవీందర్ , వార్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## మల్లన్న దర్శించుకున్న గిరిజన శాఖ మంత్రి.

ప్రజా గొంతుక కొమురవెల్లి : ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ కొమరవెల్లి మల్లికార్జున స్వామిని రాష్ట్ర షెడ్యూలు కులాల అభివృద్ధి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ కుటుంబ సమేతంగా మల్లన్న దర్శనం చేసుకున్నారు.




అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లన్నకు పట్నాశీ, బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. మల్లన్న పూజ అనంతరం అర్చకులు ఆశీర్వచనం అందించారు. స్వామివారి శేష వస్త్రం, వేద ఆశీర్వచనము మరియు చిత్రపటాన్ని ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్లన్న దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో టశీకశాల వెంకటేష్, ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి, ఆలయ పర్యవేక్షకులు నీలా చంద్రశేఖర్, కొమరవెల్లి పార్టీ మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్, మరియు ఉత్సవ కమిటీ సభ్యులు సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య, ఎలుగల మల్లేశం,వంగరి వరలక్ష్మి, నాగరాజు బాలయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు రజక సంఘం నిర్ణయం

వలిగొండ జనవరి 16 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా రజక సంఘం గ్రామ నేతలు మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో ఐలమ్మ విగ్రహాలు ఏర్పాటు చేసి, రజక కులస్తుల ఐక్యతను చాటాలని, హక్కుల సాధన దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. నేడు ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై, తమ హక్కుల కోసం ఉద్యమించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేమాన్ మహేందర్ రవి, మధుసూదన్ నాగరాజు శ్రీనివాస్, మధు, లక్ష్మణ్ నరేష్ అశోక్, మహేందర్ మహేష్ నాగరాజు, రమేష్, గణేష్, సత్తయ్య లక్ష్మయ్య, ఎల్లయ్య,అనపర్తి భాస్కర్, వడ్లకొండ సత్తయ్య మల్లేష్,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను

### పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 16 జనవరి 2026. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామానికి చెందిన , కేశపాక యాకూబ్ భార్య కేశపాక మల్లికాంబ అనారోగ్యంతో మృతిచెందగా , విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి , ప్రగడ సానుభూతిని వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి , సొసైటీ వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య , గ్రామ పార్టీ అధ్యక్షులు చింత మహేందర్ , కూస రవికుమార్ , వార్డు సభ్యులు అరిగెల మల్లయ్య , వడ్డే శంకర్ , మాజీ ఉపసర్పంచ్ కొనకటి రాజు , సీనియర్ నాయకులు పెంతల బుచ్చిరెడ్డి , రాజశేఖర్ , కొనకటి సాయిరెడ్డి , కూస మధు , సింగిరెడ్డి ప్రతాప్ , కద్దూరి విజేందర్ , సింగిరెడ్డి మల్లయ్య , గ్రామస్తులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం17
జనవరి2026

# నర్సంపేట లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం ఏర్పాటు చేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 16 జనవరి 2026.నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే మాధవ రెడ్డి గెలిచి రెండు సంవత్సరాల తరువాత మొదటి సారి వార్డులలో పర్యటిస్తున్నారు.. శంకుస్థాపనలు రోజుకు 4 ,5 వార్డులలో శంకుస్థాపన రాళ్ళను నిలబెడుతున్నారులి రెండేళ్ల కైనా వార్డులో చేస్తున్న ఎమ్మెల్యే గారికి బిఆర్ఎస్ కొన్ని ప్రశ్నలు ఇస్తుంది ప్రధానంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులకు బాధ్యులు ఎవరు జరుగుతున్నటువంటి పనులను ఆపింది ఎవరు రెండేళ్ల కాలంలో నర్సంపేటలో పాలన చేసింది ఎవరుమున్సిపాలిటీ ఎన్నికలు అంటూ ప్రభుత్వ ప్రకటన చేసింది నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే గారు వారు గెలిచిన తర్వాత మొట్టమొదటిసారి వార్డులో పర్యటిస్తున్నారు. ప్రధానంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులకు బాధ్యులెవరు జరుగుతున్నటువంటి పనులను ఆపింది ఎవరు? రెండేళ్ల కాలంలో నర్సంపేటలో పాలన చేసింది ఎవరు? నేను ఎమ్మెల్యే ఉన్నప్పుడు బిఆర్ఎస్ పాలకవర్గం నర్సంపేటలో ఉన్నప్పుడు ఆనాడు మంజూరు చేసిన నిధుల వివరాలు ఖర్చుయిన నిధుల వివరాలు పనులైన వివరాలు నిలువ నిధులు ఉన్నటువంటి పనుల వివరాలు అర్ధాంతరంగా ఆపింది ఎవరు ఆనాడు మాధవరెడ్డి గారి కన్స్ట్రక్షన్ కంపెనీ శ్రీమత కన్స్ట్రక్షన్ తప్పు చేసినందుకు పనులు సకాలంలో చేయనందుకు బ్లాక్ లిస్టో ఉండేది మా ప్రభుత్వం మారగానే మీరు శాసనసభ్యులు కాగానే అంత ముందు ఉన్నా కాంట్రాక్టర్ లు వారి కాంట్రాక్టు పనులను లేకుండా చేసినారుమీ సొంత కాంట్రాక్టు ఏజెన్సీ కోసం, నియోజకవర్గంలో టెండర్లు వేసేవారు కాంట్రాక్టు పట్టేవారు లేకుండా చేసినారు.. నిధులన్నీ పోగుచేసుకొని మీ కంపెనీ మీద మళ్ళీ టెండర్లు వేసుకున్నారుకాంట్రాక్టర్ మాధవ రెడ్డి గారు తన సొంత ఏజెన్సీ పేరుతో నాణ్యత లేని సిసి రోడ్లను వేస్తున్నారు మున్సిపాలిటీ అధికారులకు, ఇంజనీరింగ్ అధికారులు జాగ్రత్తగా పనులు పరిశీలించండి లేదంటే మీరు జైలుకు వెళ్లడం ఖాయంసిసి రోడ్లు ,డ్రైనేజీలు పగుళ్లు వస్తున్నవి అక్కడక్కడ పోసినటువంటి సైడ్ డ్రైనేజీలు కూలిపోతున్నవి. మున్సిపాలిటీలో మీరు చేస్తున్నా శంకుస్థాపనల కు ఒక్క వర్క్ కైనా ప్రొసీడింగ్ వచ్చిందా ఎక్కడినుంచి ఎక్కడికి ఎంత కాస్ట్ అని చెప్పగలరా పాత జీవోలను కొత్త జీవోలు చేసినావ్ ఇవాళ ఒక్క వర్కు కూడా వర్క్ వైస్ ప్రొసీడింగ్ లేదు మున్సిపాలిటీ ఎన్నికల కోసం మీరు చేసేది మోసం కాకుంటే, చిల్లర రాజకీయాలు కాకుంటే మీరు రేపు ఈ సమయానికి ప్రెస్ మీట్ పెట్టి 24 గంటల్లో నర్సంపేట మున్సిపాలిటీ ప్రజలకు విలీన గ్రామాల ప్రజలకు క్షమాపణ చెప్పాలి. రెండేళ్ల కిందనే వేయాల్సిన రోడ్లు ఎందుకు ఆపినారు నియోజకవర్గంలో ఎవరు కాంట్రాక్టు పనులు చేయకుండా బెదిరిస్తున్నారు అన్ని కుల సంఘాలకు ఆత్మ గౌరవ భవనాలు ఇస్తామంటే నీ వెంబడి తిరిగేటువంటి మార్కెట్ చైర్మన్ దొంగ నాటకాలు ఆడి కోర్టు కెళ్ళి స్టేలు తీసుకువచ్చారు15 కోట్ల రూపాయలు మట్టి పాలు చేసినారు కోర్టులో నిధుల మూలుగుతున్నావి కుల సంఘాల భవనాల కోసం మళ్ళీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుంచి మున్సిపల్ శాఖ నుంచి 15 కోట్ల రూపాయలు స్పెషల్ గ్రాండ్ కింద నేను తీసుకువచ్చినాను మళ్లీ టెండర్లు, అగ్రిమెంట్లు అయినవి,కొన్ని బిల్డింగులు పూర్తయినయి కొన్ని పునాది లెవెల్ ఉన్నవి కుల సంఘ భవనాలు ఆపిన ఎమ్మెల్యే మాధవరెడ్డి నియోజకవర్గం లోని అన్ని కులాలకు క్షమాపణ చెప్పాలి అరాచకాలు,అవినీతి అబద్ధాలతో ఎక్కువ కాలం పాలన చేయలేరు. మీకు పెద్దరికం ఉంటది రాజకీయాల మిగిలేది ఇదే సంపాదనలు కాంట్రాక్టులు అరాచకాలు కబ్జాలు కాదు రెండేళ్ల నుంచి అభివృద్ధిని ఆపింది మీరే ఇవాళ బొమ్మలు దిగి సోషల్ మీడియాలో పెట్టేది మీరే నర్సంపేటలో ఏం జరుగుతుందో కాంగ్రెస్ వచ్చిన తర్వాత ప్రజలు గమనిస్తున్నారు అక్క ,చెల్లెలు 2500 నెలకు ఇస్తామన్నారు,25 నెల అయింది 62,500 బాకీ ఉన్నారు. మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడిగితే అక్కా చెల్లెలు 62,500 ఇచ్చాకనే ఓట్లకు రావాలి కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీస్తారు. మాదన్నపేట మినీ ట్యాంక్ బండ్ ఎటు పోయింది మాధవ రెడ్డి కంపెనీ పేరు మీదున్న అగ్రిమెంట్ పనులు చేయండి కంకర మిషన్ మీదే , రెడ్ మిక్స్ మీదే , బూడిద మీదే,సిమెంట్ బస్తాలు వాడుతున్నారా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ దిక్కులేరు కుల సంఘాల భవనాల గురించి నేను చెప్పింది అబద్ధమైతే. మున్సిపాలిటీ ఎన్నికలలో ఓట్లు అడగనుప్రతిపక్షంగా,ప్రశ్నించడం, విమర్శించడం మా హక్కు మా బాధ్యత మీ పనుల వలన ప్రజలకు ఉపయోగపడకుండా చేస్తున్నారా నర్సంపేట ప్రజలకు ఉపయోగపడేటువంటి ఉచిత ఏసి ఫంక్షన్ హాల్ , ఆడిటోరియం కుటుంబాలకు ఉపయోగపడేటువంటి ఆడిటోరియంలో పందికొక్కులు కుక్కలు తిరుగుతున్నాయు నర్సంపేటలో పోలీసుల,రెవిన్యూ అధికారులు చట్ట విరుద్ధంగా పనులు చేస్తున్నారు6 గ్యారంటీలు 420 హామీలతో మోసం చేశారు. కాంగ్రెస్ చేతికి నర్సంపేట మున్సిపాలిటీ ఇస్తే,అరాచకాలు,అల్లర్లు,దందాలు,దౌర్జన్యాలు జరుగుతాయి రెండేళ్లగా మున్సిపాలిటీలో ప్రజాస్వామ్యం అనేది పూర్తిగా లేదు మార్పు జరిగింది కాంగ్రెస్ ను మళ్లీ భరించే పరిస్థితి లేదు ప్రజలకు మళ్లీ మార్పు జరగాలి అంటున్నారు ఇప్పుడు మార్పు జరగాలని బిఆర్ఎస్ కోరుకుంటుంది ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, ఖానాపూర్ మాజీ ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## 18 న సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు సభకు తరలిరండి

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధిఅంతోటి రవి ప్రసాద్ గొప్ప ప్రజా ప్రదర్శన, భారీ బహిరంగ సభసిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు బోనకల్: భారతదేశంలో ఎర్రజెండా ఆవిర్భించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శత వసంతాల సిపిఐ ఉత్సవ ముగింపు సభను జనవరి 18న ఖమ్మంలోని ఎస్ఆర్ఎన్ బీజీఎన్ఆర్ ప్రాంగణంలో రాష్ట్ర పార్టీ ఘనంగా నిర్వహిస్తుందని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తెలిపారు. ఈ ఉత్సవ ముగింపు సభ ను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్ తో కలిసి కలకోట, ముష్టికుంట్ల గ్రామాల్లో ముమ్మురంగా ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, కార్మిక ఉద్యమాల్లోనూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన సుదీర్ఘ పోరాటంలో సిపిఐ పాత్ర శ్లాఘనీయమన్నారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుండి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలి దశ పోరాటం వరకు జరిగిన ఉద్యమాల్లో సిపిఐ చరిత్ర సువర్ణ అక్షరాలతో లిఖించబడిందనీ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాక అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి పెట్టిందే పేరుగా నిలించిందని పేర్కొన్నారు. అటువంటి ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలం విప్లవాల ఖిల్లాగా ప్రసిద్ధి చెందిందని, ఈ బోనకల్ మండలంలోని ప్రతి గ్రామంలో కమ్యూనిస్టు వీరులున్నారన్నారు. నాటి నైజాం రజకార్లను ఎదుర్కొని దొరలను, జమీందార్లను, జగీంర్ దార్లను తరిమికొట్టిన చరిత్ర ఈ మండలంలోని ప్రతీ గ్రామానికి ఉందనీ అన్నారు. సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన కామ్రేడ్ రావెళ్ల జానకిరామయ్య ఈ మండల వాసి కావడం గర్వించదగ్గ విషయమన్నారు. నాటి నుండి నేటి వరకు ప్రజల కోసం ప్రతి నిత్యం పోరాడుతూ, సమసమాజ స్థాపన కోసం పాటుపడుతున్న సిపిఐ శతవసంతాల ఉత్సవ ముగింపు సభను జనవరి 18న ఖమ్మంలోని ఎస్ ఆర్ ఎన్ బిజీఎన్ఆర్ ప్రాంగణంలో జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సభకు 40 దేశాల ప్రతినిధులు, సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, అయ్యా రాష్ట్రాల కార్యదర్శులు, ప్రతినిధులు పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు. ఈ ఉత్సవ ముగింపు సభకు ఊరు వాడ కదిలి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, ఏఐకేఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, ముష్టికుంట్ల శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, కలకోట శాఖ కార్యదర్శి యంగల పెద్ద రమేష్, బోయినపల్లి బసవయ్య, యూత్ నాయకులు యంగల గిరి, విద్యార్థి నాయకులు ఉజ్వల చరణ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## వంగవీడు గ్రామశీ లోని పురాతన ఆలయాలను పునర్నిర్మినించుకుందాం





ఆలయ కమిటీ......ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలపరిధిలో గల వంగవీడు గ్రామంలో సుమారు 60 సంవత్సరాల క్రితం నిర్మించిన రామాలయం శివాలయం మరియు హనుమాన్ ఆలయాలు ప్రస్తుతం చాలా పాతవై మరమ్మతులకు మించిన స్థితిలో ఉన్నందున వాటి స్థానంలో కొత్తగా ఆలయాల నిర్మాణం చేయాలని గ్రామ సమావేశంలో నిర్ణయించబడింది.ఈ సమావేశంలో గ్రామ పెద్దలు రైతులు ఉద్యోగులు వ్యాపారులు గ్రామస్తులు కలిపి సుమారు 60 మంది పాల్గొన్నారు.సమావేశంలో చర్చించి తీసుకున్న ముఖ్య నిర్ణయాలు :ఆలయ నిర్మాణానికి ముందు సిద్ధాంతి (ఆగమ శాస్త్ర నిపుణుడు) మరియు ఆర్కిటెక్ట్ ను పిలిపించి, ఆగమశాస్త్ర ప్రకారం ప్లాన్ మరియు అంచనా తయారు చేయడం.ప్రాథమికంగా ఆలయ నిర్మాణానికి సుమారు 2 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనాఆలయ నిర్మాణం కోసం కుల రాజకీయ పార్టీ సంబంధాలు లేకుండా పూర్తిగా భగవంతుని సేవకు అంకితమైన బలమైన కమిటీని ఏర్పాటు చేయడం.కమిటీ సభ్యులు పారదర్శకంగా పని చేయాలి.గ్రామస్తులందరి నుండి సూచనలు తీసుకొని, ఏకాభిప్రాయంతో నిర్ణయాలు తీసుకోవడం.సమావేశంలో వచ్చిన చర్చా అంశాలు :రామాలయం, శివాలయం, హనుమాన్ ఆలయాలను ఒకే ఆలయ సముదాయం (కాంప్లెక్స్) లో నిర్మించాలా? లేక వేరువేరుగా నిర్మించాలా? అనే విషయంపై చర్చ జరిగింది.ఆలయ నిర్మాణానికి టీటీడీ (తిరుమల తిరుపతి దేవస్థానాలు) మరియు సత్య సాయి ట్రస్ట్ వంటి ధార్మిక సంస్థల సహాయం తీసుకోవాలనే సూచన వచ్చింది.అందుబాటులో ఉన్న స్థలంలో నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ ఏర్పాటు చేయాలనే అభిప్రాయం వ్యక్తమైంది.మన గ్రామంలోని రెండు ఆలయాలు ఎండౌమెంట్ పరిధిలో ఉన్నందున, ప్రభుత్వ సహాయం తీసుకోవాలనే సూచన వచ్చింది.ప్రభుత్వ నుండి ఎంత మేర సహాయం లభిస్తుందో ముందుగా లెక్కించి ఆ తర్వాతనే ఎకరాల వారీగా విరాళాల మొత్తాన్ని నిర్ణయించాలి అనే అభిప్రాయం వచ్చింది.విరాళాల ద్వారా సేకరించిన మొత్తం సరిపోకపోతే గ్రామస్తుల సమ్మతితో మరియు చట్టపరమైన విధానాల ప్రకారం దేవుని మాన్యం భూమిని విక్రయించడం కూడా ఒక ఎంపికగా చర్చించబడింది.విరాళాల సేకరణపై చర్చ:రైతులు : ప్రతి వ్యక్తి కలిగిన ఒక్క ఎకరాకు సుమారు రూపాయలు 10,000 చొప్పున విరాళం.ఉద్యోగులు : ఒక నెల జీతం సమానంగా విరాళం ఇవ్వడానికి ప్రయత్నం.గ్రామానికి చెందిన వారు, బంధువులు, స్నేహితులు, వ్యాపారులు, రాజకీయ నాయకులు, ఎం ఎల్ ఏ, ఎం ఎల్ సి, ఎంపీ లు మాజీ ప్రజాప్రతినిధుల నుండి విరాళాలు సేకరించేందుకు ప్రయత్నం.విదేశాల్లో ఉన్న గ్రామస్తులు కూడా ఈ పవిత్ర కార్యంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తూ ఆలయ నిర్మాణానికి వారి వంతు పెద్ద సహకారం అందించి చురుకుగా పాల్గొనాలని మనస్ఫూర్తిగా అభ్యర్థించడమైనది.ఆలయ నిర్మాణానికి పాటించాల్సిన నియమాలు :ఆలయం పూర్తిగా ఆగమ శాస్త్ర నియమాల ప్రకారం నిర్మించాలి.నాణ్యమైన సామగ్రి మాత్రమే ఉపయోగించాలి.నిర్మాణంలో ఎలాంటి రాజీ లేకుండా దీర్ఘకాలం నిలిచే విధంగా చేయాలి.ప్రతి రూపాయి వినియోగం స్పష్టంగా నమోదు చేయాలి.ఆలయం గ్రామానికి గర్వకారణంగా ఉండేలా అందంగా, భక్తిశ్రద్ధలతో నిర్మించాలి.మన గ్రామ దేవాలయాల పునర్నిర్మాణం మనందరి ఐక్యత, భక్తి మరియు సహకారంతోనే సాధ్యమవుతుంది.ఈ పవిత్ర కార్యంలో ప్రతి గ్రామస్తుడు తనవంతు బాధ్యత తీసుకోవాలని కోరుతున్నాము.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# తమ్ముడపల్లి గ్రామంలో బిజెపి నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా మొగిలి శివ

ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ: మునుగోడు నియోజకవర్గ మర్రిగూడ మండలం తమ్మడపల్లి గ్రామంలో బిజెపి నూతన గ్రామ కమిటీని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రాజేందర్ నాయక్, నల్గొండ జిల్లా ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తమ్మడపల్లి గ్రామంలో గ్రామ శాఖబిజెపి అధ్యక్షుడిగా మొగిలి శివ ను ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా మొగిలి నాగరాజు ,ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శివ నియమితులయ్యారు. మొగిలి శివ మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈ అవకాశానికి,రాబోయే రోజుల్లో గ్రామస్థాయిలో జడ్పిటిసి ,ఎంపిటిసి గెలిపించి బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో కాంగ్రెస్‌కు భారీ షాక్ ! బీఆర్ఎస్‌లో చేరిన ముఖ్య నేతలు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 16 జనవరి 2026.గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నర్సంపేట గౌరవ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో , కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో , నర్సంపేట గౌరవ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారు గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మెర సతీష్, 2వ వార్డు మెంబర్ ధరావత్ బాలు, సీనియర్ నాయకులు బట్టమేకల సమ్మయ్య, భానోత్ ఈర్య, ఎర్రనాగుల స్వామి, యూత్ నాయకులు భూక్య విజయ్, భానోత్ నరేష్ తో పాటు బట్టమేకల రవికుమార్, కాసుపాద మహేందర్, గుస్కుల సునీత, అజ్మీర రాములు, గుగులోతు సురేష్, భూక్య భాష నాయక్, బానోత్ సింహాద్రి తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా నర్సంపేట గౌరవ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ , కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు.అధికారం కోసం ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని విమర్శించారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని, తెలంగాణ ప్రగతి కేసీఆర్ నాయకత్వంతోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు.ప్రజలకు సమాధానం చెప్పుకోలేక కాంగ్రెస్ కార్యకర్తలు ఆత్మరక్షణలో పడ్డారని ఎద్దేవా చేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన మోసపూరిత హామీల వల్ల గ్రామంలో తిరగలేకపోతున్నాం.ప్రజలు మమ్మల్ని నిలదీస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్‌లో సముచిత స్థానం ఉంటుందని మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో: మండల ఎన్నికల కన్వీనర్ , మండల అధికార ప్రతినిధి , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ కో ఆప్షన్ మెంబర్ , మండల యూత్ ప్రెసిడెంట్ , మండల నాయకులు , మాజీ ప్రజా ప్రతినిధులు , సర్పంచులు, మాజీ సర్పంచ్లు.గ్రామ పార్టీ అధ్యక్షులు. వార్డు మెంబర్లు. పార్టీ ముఖ్య నాయకులు.కార్యకర్తలు. పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.




# క్రీడలతోనే మానసిక ఉల్లాసం క్రీడలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

కొలన్ గూడలో ప్రీమియర్ లీగ్6 కెపిఎల్ ముగింపు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 16:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని కొలను గూడ లో.. ప్రీమియర్ లీగ్6 కే.పీ.ఎల్ 2026 మ్యాచ్ ని ప్రారంభించారు ఈ యొక్క మ్యాచ్ 28-12-2025 నుండి15-01-2026 వరకు ప్రతి ఆదివారం టీం కి రెండు మ్యాచ్లు కొనసాగుతుందని తెలిపారు గ్రామ పెద్దల సహకారంతో గ్రామంలో క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరుగుతుంది కావున గ్రామ సర్పంచ్ గొరికేల బీరప్ప మరియు ఉపసర్పంచ్ బండ వేణు వార్డు మెంబర్లు. బండ విజయ శ్రీనివాస్,రాసూరి జ్యోతికరన్, బండ జగన్, ఆధార్ల వెంకటేష్, ఆధర్ల శ్రీకాంత,. మాజీ సర్పంచ్ గీతా గణేష్ ఉపసర్పంచ్ విజయ శ్రీనివాస్ లో మరియు... కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండరాజు, కర్రే బాలకృష్ణ,మదునూరి రవి, బండ శ్రీనివాస్ (లడ్డు), బండ శ్రీకాంత్,బండ మల్లేష్, గౌర బీరప్ప, గ్రామ పెద్దలు యువకులు విచ్చేసి గ్రామ క్రీడాకారులను ప్రోత్సహించడం జరిగింది. అనంతరం క్రీడాకారులకు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు బహుమతులు అందించడం జరిగింది..మొదటి బహుమతి....20,000 ఫియర్లెస్ ఫైటర్స్ టీమ్ మెంబర్స్ కెప్టెన్ బండ రాము, వైస్ కెప్టెన్ శేఖర్, రాజు, వేణు,రాకేష్,వేణు, సలీం పాషా,మధు, అర్జున్,లోకేష్,సాయికుమార్,అభిరామ్,మని,బన్నీ,రెండవ బహుమతి.....10,000 రూల్ బ్రేకర్స్ టీమ్ మెంబర్స్ :- కెప్టెన్:- పోతురాజు మహేష్ గౌడ్,( సచిన్) వైస్ కెప్టెన్:- ఆధర్ల కర్ణాకర్,( యు వి ) శ్రీకాంత్, పోతురాజు శేఖర్ గౌడ్,( ధోని) శివకుమార్,శ్రీకాంత్ యాదవ్, నరేష్, పవన్ కళ్యాణ్, విక్రమ్ (హార్దిక్), సురేష్,కిషోర్ యాదవ్, సయ్యద్ అహ్మద్ పాషా,ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది గ్రామ సర్పంచ్ గొరిగెల బీరప్ప గ్రామ ప్రజలందరికీ భోగి,మకర సంక్రాంతి, కనుమ, పండుగ శుభాకాంక్షలు గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది.




# కేజీ వీల్స్ ట్రాక్టర్ లు సిజ్ యజమాన్యంపై చర్యలు.

ప్రజా గొంతుక (జనవరి 16) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చిన్న రాత్ పల్లి గ్రామానికి చెందిన గుడాల రాజేష్ జంగా అనిల్ అనే ఇరువురికి చెందిన రెండు కేజీ వీల్స్ ట్రాక్టర్ లు ప్రభుత్వం ఆస్తులు ధ్వంసం చేస్తూ తారు రోడ్డుపై వెళ్తుండగా రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. తదుపరి చర్యలకు కొరకు వాహనాలను తాసిల్దారుకు అప్పగించినట్లు వారు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలుగజేస్తే కఠిన చర్యలు తీసుకోకూడదని ఎస్ఐ తెలిపారు.





# పెగడపల్లి సమ్మక్క సారలమ్మ జాతర పనులు ప్రారంభం.

ప్రజా గొంతుక (జనవరి 16)కాల్వ శ్రీరాంపూర్ :మండలంలోని పెగడపల్లి,పెద్దరాతుపల్లి మీర్జంపేట గ్రామాలలో ఈనెల 28 29 30 తేదీలలో జరగబోయే సమ్మక్క సారలమ్మ జాతరల పనులు గురువారం ప్రారంభించినట్లు మాజీ ఎంపీపీ గోపగాని సాయ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా పెగడపల్లి లో జరిగే జాతర పనులలో భాగంగా సర్పంచ్ రమేష్ గౌడ్ తో కలిసి, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మీర్జంపేట జాతరకు వెళ్లే రహదారి బీటీ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. మండలంలోని సమ్మక్క సారలమ్మ జాతర రోడ్లకు కృషి చేసిన ఎమ్మెల్యే విజయరామరావుకు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, జాతర కమిటీ సభ్యులు కొండ శ్రీనివాస్, గొడుగు రాజ కొమురయ్య, సుంకం మల్లారెడ్డి,చలిగంటి రామచంద్రం, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, జాతర నిర్వాహకులు,తదితరులు ఉన్నారు.

# గుండెపోటుతో మున్సిపాలిటీ

## కార్మికుడు తడికముళ్ళ పుల్లారావు,మృతి.

సత్తుపల్లి జనవరి16, ప్రజా గొంతుక న్యూస్:చిరునవ్వే తమ్ముడు జీవితం.మంచి మానవత్వం కలిగిన వ్యక్తి ఎప్పుడూ చిన్ను నవ్వులతో అందర్నీ పలకరించే వ్యక్తిత్వం కష్టజీవి కర్షకుడు గుండెపోటుతో మున్సిపాలిటీ కార్మికుడు మృతి.మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీనగర్ 11వ వీధికి చెందిన తడికమళ్ళ పుల్లారావు(40) బుధవారం విధి నిర్వహణలో అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. స్థానికులు,కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం మున్సిపాలిటీలోని ట్రాక్టర్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో బుధవారం విధి నిర్వహణలో ఉండగా అకస్మాత్తుగా అస్వస్థతకు గురై కుప్పకూలారని అన్నారు. పక్కనే ఉన్న తోటి ఉద్యోగులు వెంటనే తనని వైద్య నిమిత్తం సమీప ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని తెలిపారు. పుల్లరావు మృతి వార్త తెలిసిన మున్సిపాలిటీ ఉద్యోగులు, స్థానికులు దిగ్భ్రాంతికి గురయ్యారు.పుల్లరావు కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మున్సిపాలిటీ ఉద్యోగులు కార్మికులు మృతునికి సంతాపం తెలియజేశారు.






# మధిర పట్టణంలో వ్యాపారస్తులతో సమావేశమైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర స్థానిక ట్రేడర్స్ మరియు వ్యాపారస్తులు తమ వ్యాపారాల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తన క్యాంపు కార్యాలయంలో వారితో సమావేశం లో అడిగి తెలుసుకున్నారు.అలాగే తమ వ్యాపారాలను ఎలా అభివృద్ధి చేసుకోవాలో డిప్యూటీ సీఎం తగిన సూచనలు అందించారు. ముదిగొండ ప్రాంతంలో చైనా చిల్లీ ఫ్యాక్టరీ అభివృద్ధి తమకు దిశానిర్దేశకంగా ఉంటుందని వ్యాపారస్తులు పేర్కొన్నారు.ఈ ప్రాంతాన్ని పారిశ్రామిక వాడగా తీర్చిదిద్దేందుకు తన వంతు పూర్తి కృషి చేస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు హామీ ఇచ్చారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం17
జనవరి2026

# ప్రజా సమస్యలపై గళమెత్తండి..

## 'టీఆర్పీ'ని ప్రతి గడపకూ చేర్చండి!

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఖమ్మం,:తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీ ఆర్ పి)ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి, ప్రజా పక్షాన పోరాటాలు చేయడమే లక్ష్యంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో "దిశా-నిర్దేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నరసయ్య గౌడ్ మరియు రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రేపు



జరగబోయే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారి జన్మదినాన్ని పురస్కరించుకొని, నాయకులు అడ్వాన్స్‌గా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథులు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.బందారపు నరసయ్య గౌడ్, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ప్రసంగం: "తెలంగాణ సమాజంలో సామాజిక న్యాయం సాధించేందుకు, 'ఎవరికి అంతా వారికి అంత' అనే బలమైన నినాదంతో మన పార్టీ పుట్టింది. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో మా పార్టీ బరిలో ఉంటుంది. పోటీ చేసే ప్రతి బీసీ బిడ్డకు పార్టీ తరపున బి-ఫామ్‌లు అందజేస్తాం. ఖమ్మం జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలంతా ఏకతాటిపైకి రావాలి. మన పార్టీ గుర్తు అయిన కత్తెర' తో ఈ దోపిడీదారులను కట్ చేయాలి. అణగారిన వర్గాల రాజ్యాధికారం కోసం ప్రతి కార్యకర్త నడుం బిగించాలి."కొమ్ముల ప్రవీణ్ రాజు, రాష్ట్ర కార్యదర్శి - ప్రసంగం:"నేడు నిరుద్యోగులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడటమే మన ప్రథమ కర్తవ్యం. జిల్లాలో నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా నిలబడుతుంది. మండల కమిటీలు చురుగ్గా పనిచేసి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల గొంతుకగా మారాలి. మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి వార్డులో మన జెండా ఎగురవేయాలి."ఈ కార్యక్రమంలోఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దప్రోలు కోటేశ్వరరావు, టిఆర్పి రాష్ట్ర నాయకులు లింగం యాదవ్, డి సోమాచారి,పార్టీ కార్యకర్తలు సంపత్ కుమార్ కొండేటి శ్రీను టీ. ప్రకాష్ నాగేశ్వరరావు,రవి,మరియు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఎమ్మార్వో కు వినతి పత్రం

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్ ) మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు చట్టభద్రతతో కూడిన 42% శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని చిట్యాల ఎమ్మార్వో విజయ మేడం కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, ఎడ్ల మహలింగం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలు ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని కోరారు జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల మరియు మున్సిపల్ రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ చేయాలి. బీసీలు ఈ రాష్ట్రంలో రాజకీయంగా 14% గిట్ల దాటలేదంటే రాజకీయంగా ఎంత వెనుకబడ్డారో అర్థం చేసుకోవచ్చు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-ఙ6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీలో చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలకు వెళ్లాలి ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీలో చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాత్తం రిజర్వేషన్లు పెట్టినప్పుడు 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% పీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు తీర్పు కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున చివరకు సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాముంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారు .ఈ కేసు రాజ్యాంగపరంగా బలంగా యుంది. రాజ్యంగంలోని 243-ఙ-6 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లను నిర్ణయించే అధికారం ఉంది. దీని ప్రకారం జీవో జారీ చెయ్యాలి.మండల్ కమిషన్ కేసు సందర్భంగా 9 మంది జడ్జిల ధర్మాసనం ప్రకారం - జనాభా లెక్కలు ఉంటే దాని అనుగుణంగా రిజర్వేషన్లు పెంచవచ్చు అని తీర్పు చెప్పింది. కనుక ప్రభుత్వం బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహలింగం, మనీల్,రాజారాం, తదితరులు పాల్గొన్నారు




# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) ఇటీవల అనారోగ్యానికి గురై కొత్తపేట లోని అంకురా హాస్పిటల్ లో



ఉన్నటువంటి చిన్నకొండూర్ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు దొర్నాల నరేష్ కుమారుడు దోర్నాల సాత్విక్ తేజ ని పరామర్శించి హాస్పిటల్ యాజమాన్యం తో మాట్లాడి సకాలంలో వైద్యం మంచిగా అందేలా చూడాలని చెప్పి అలాగే వారికి పార్టీ పరంగా గా అన్ని విధాలా అండగా ఉంటాను అని మనోధైర్యాన్ని ఇచ్చి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు,మల్కాపూర్ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్, చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్న దోర్నాల నరేష్ కి పార్టీ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుంది అని అన్నారు.

# బిక్షపతి కుటుంబానికి అండగా నిలిచిన పబ్బు రాజు గౌడ్

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) నేలపట్ల గ్రామానికి చెందిన పబ్బు బిక్షపతి గౌడ్ అకాల మరణం చెందారు.ఇట్టి విషయం తెలుసుకున్న మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు



గౌడ్ ఆధ్వర్యంలో వాళ్ల కుటుంబ సభ్యులకు 20,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో నేలపట్ల గ్రామ సర్పంచ్ గంగాపురం వసంత నాగేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాలమాకుల నరసింహ,మాజీ సర్పంచ్ గుండు మల్లయ్య గౌడ్,5వ వార్డ్ మెంబర్ పాలమాకుల నర్సింగ్, మాజీ వార్డ్ నెంబర్ కోరగోని నరసింహ,తడక ఆంజనేయులు,పబ్బు మహేష్ గౌడ్,పబ్బు నరసింహ గౌడ్, కోరగోని ఈశ్వర్,గుండు రాజు గౌడ్,పబ్బతి వెంకటేశం, పబ్బు శేఖర్ గౌడ్ గుండు కిష్టయ్య గౌడు, కోరుకొని యాదయ్య, పాలమాకుల రమేష్, మేడి మహేష్, మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత - జీవన భద్రత

రామవరం ఆసుపత్రిలో 'అరైవ్ అలైవ్-2026' అవగాహన కార్యక్రమంప్రజా గొంతుక న్యూస్ 16/ భద్రాద్రి కొత్తగూడెం :రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్-2026'ఉద్యమంలో భాగంగా, నేడు రామవరంలోని మాతృ శిశు సంరక్షణ ఆసుపత్రి ఆవరణలో టూ టౌన్ సిఐ డి .ప్రతాప్ వారి సిబ్బందితో కలిసి భారీ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదం జరిగిన తక్షణమే లభించే మొదటి 60 నిమిషాల సమయం, అంటే 'గోల్డెన్ అవర్ణ బాధితుడి ప్రాణాలను నిలబెట్టడంలో అత్యంత కీలకమని నొక్కి చెప్పారు. ఈ సమయంలో స్పందించి సరైన వైద్యం అందిస్తే ఎన్నో కుటుంబాల్లో చీకటి నిండకుండా చూడవచ్చని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బందితో పాటు భద్రతా సిబ్బంది మరియు పరిసర గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రహదారి నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తామని, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరిస్తామని, మితిమీరిన వేగాన్ని నియంత్రిస్తామని అందరూ కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేశారు:.ట్రాఫిక్ నిబంధనల పట్ల నిర్లక్ష్యం వదిలి, క్రమశిక్షణతో ప్రయాణించాలనే సందేశం. ఆసుపత్రి సిబ్బంది మరియు ప్రజల మధ్య సమన్వయ చర్చ.సురక్షితమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన వాహనదారులుగా మారాలని ఈ సదస్సు పిలుపునిచ్చింది.

# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సౌజన్యం తో సంక్రాతి ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చౌటుప్పల నగరం సౌజన్యంతో స్థానిక గాంధీ పార్క్ నందు సంక్రాంతి ఉత్సవం నిర్వహించడమైనది.ఈ కార్యక్రమమునకు సూర్యాపేట మండల అభివృద్ధి అధికారి గోశిక బాలకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు.ముఖ్యవక్త



గా భువనగిరి జిల్లా కార్యవాహ కంబాలపల్లి కృష్ణయ్య విచ్చేసి ప్రసంగిస్తూ భారతీయ సంస్కృతి సంప్రదాయాల పరివాప్తికై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఉత్సవమును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రీయ సెక్షన్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఈ మాసంలో జన జాగరణ కొరకు కుటుంబ సంపర్క కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మార్చి మాసంలో హిందూ మహాసమ్మేళనం నిర్వహించడం జరుగునని తెలిపారు.ఈ జన జాగరణ కార్యక్రమంలో పంచ పరివర్తన ద్వారా కుటుంబాలలో వికాసం కలిగించడానికి దేశభక్తిని పెంపొందింప చేయడానికి కృషి చేయడం జరుగుతున్నదని అదేవిధంగా వ్యక్తి నిర్మాణం ద్వారా సౌశీల్యము నేటి యువత లో కల్పించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల జాగరణ ప్రముఖ్ బడుగు శ్రీరాములు , చౌటుప్పల కార్యవాహులు పోలోజు శ్రీనివాసాచారి, మలిగ ఉదయ్, గంజి వెంకటేశ్వర్లు, బడుగు బిక్షపతి , ఎం కరుణాకర్ రెడ్డి, వేణు కుమార్, గోషిక నరసింహ, బడుగు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం గాలిపటములు ఎగరవేసి ఉత్సవం నిర్వహించారు.



# ప్రజా దర్బార్ దినపత్రికను ఆవిష్కరించిన

- జిల్లా డి.ఎస్.పి వై.మొగులయ్య జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని డి.ఎస్.పి ఆఫీస్ లో నేడు ప్రజా దర్బార్ దినపత్రిక క్యాలెండర్ డి.ఎస్.పి మొగులయ్య సారుచేతులమీదుగాఆవిష్కరించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పత్రిక రంగంలో సమాజానికి మరియు ప్రజలకు మధ్య కీలకపాత్ర పోషిస్తుందని, అన్నారు. మరియు జిల్లాలో ప్రజా దర్బార్ దినపత్రిక అభివృద్ధి చెందాలని ఆయన కోరారు.



# పట్టుదలతో చదివితే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చు.

సర్పంచ్ జోత్స్న, శ్రీనివాస్ ప్రజా గొంతుక జనవరి 16 కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని జాఫర్ జాఫర్ ఖన్ పేట గ్రామానికి చెందిన 18 మంది ప్రభుత్వ ఉద్యోగులు సాధించగా, వారిని సర్పంచ్ జోత్స్న శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారిని శాలువతో సన్మానించారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వారిలో మహిళ విభాగంలో ఎస్సై గా శ్రీలత కానిస్టేబుల్స్ రమేష్, ప్రశాంత్, సుమలత, లాస్య, అల్లం అన్వేష్, సి, ఆర్, పి, ఎఫ్ జవాన్గాట్ టీ. విష్ణు, స్టాఫ్ వి,సంధ్య, సీనియర్ అసిస్టెంట్ దండ రజిని, ఆర్మీ జవానులుగా మేడి రాకేష్, డి.అనిల్, ప్రభుత్వ టీచర్ గా సుశీల, విద్యుత్ డిపార్ట్మెంట్లో సంఘ లత,డి ఎస్.పి.ప్రవీణ్, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగా వారిని, అలాగే సిహెచ్ రాజకుమారి, కారకురి రాజులను సర్పంచ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని యువతీ, యువకులు పట్టుదలతో చదివితే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చునని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రావణి, వార్డు సభ్యులు, రిటైర్డ్ టీచర్ దండ నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి సంగ కొమురయ్య, మాసావేనా సది,శ్రావణ్, కిరణ్, ఉమ్మయ్య, గ్రామ ప్రజలు,యువతీ,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

శనివారం17
జనవరి2026

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యవసాయ కూలీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించండి



పాలడుగు భాస్కర్ సిఐటియు రాష్టకార్యదర్శి ప్రజా గొంతుక న్యూస్ (చౌటుప్పల్)లేబర్ కోడ్స్ విబి రామ్ జి చట్టం, జాతీయ విత్తన, విద్యుత్ సవరణ బిల్లుల రద్దుకై జరిగే దేశవ్యాప్త ఉద్యమంలో భాగస్వాములు కండి, కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించండి. అని పాలడుగు భాస్కర్ అన్నారు. సోమవారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీ లో ఎండి పాషా, అధ్యక్షతన యాదాద్రి భువనగిరి జిల్లా సిఐటియు రైతు, వ్యవసాయ, కార్మిక సంఘం, ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త జీపు జాతను ప్రారంభించి మాట్లాడుతు గత 11 సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే గాక రాష్ట్రాల హక్కులను అరిస్తూ చట్టాలను చేసింది అని అన్నారు. ఒకవైపున ప్రజా సంక్షేమం వల్లిస్తూనే, 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీ, వంటి బడ పెట్టుబడిదారులకు కట్టబెడుతుందని విమర్శించారు. అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయడం. విద్యుత్తు సవరణ చట్టం విత్తన బిల్లు విబి జి రామ్ జి, చట్టం భీమా రంగంలోకి 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి అనురంగంలోకి ప్రవేట్ కంపెనీలకు అనుమతిస్తూ అనుచట్టం, చేసిందని అన్నారు. వీటికి వ్యతిరేకంగా సిఐటియు తెలంగాణ రైతు సంఘం ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఈరోజు చౌటుప్పల్ నుండి జిల్లా వ్యాప్త జీపును ప్రారంభించడం జరిగిందని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ మాట్లాడుతూ. వికసిద్భారత్ జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు .2005 లో వామపక్ష ల పోరాట ఫలితంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం రూపొందించి చట్టం ప్రకారం వ్యవసాయ కార్మికులకు సంవత్సరంలో వందరోజుల పని కల్పించాలి ప్రస్తుతం రోజుకు 307 రూపాయలు ఇవ్వాలి దేశంలో మొత్తం వేయంలో 90% కేంద్రం 10 శాతం రాష్ట్రాలు భరించాలి ఈ చట్టం ద్వారా కరువుల్లో, కరోనా, సందర్భంగా గ్రామీణ ప్రజల కు ఉపాధి దొరికిందని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని మార్చి ఎత్తివేయడానికి ప్రయత్నాలు చేస్తుందని మహాత్మా గాంధీ పేరు తొలగించి వికసిద్భారత్ జి రామ్ జి పేరుగా మార్పు చేయడమే కాక రాష్ట్రాలు 40 శాతం కేంద్రం 60 శాతం భరించాలని నిర్ణయించింది. దీనివల్ల ప్రస్తుతం 10 శాతాన్ని రాష్ట్రాలు భరించలేకపోతున్నాయని. ఈ 40 శాతం విధించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాన్ని నీరుగారిచే విధంగా కేంద్ర ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ లుగా సంక్షిప్తీకరించి లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని అన్నారు. వేతనాల కోడ్ 2019 సామాజిక భద్రత కోడ్ 2020 పారిశ్రామిక సంబంధాల కోడ్ వృత్తి రక్షణ ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ ఈ నాలుగు కోడ్ లను ప్రభుత్వం తీసుకురావడం వల్ల కార్మికులకు అసంఘటిత కార్మికులకు చాలా ప్రమాదం ఉందని అన్నారు. ఈ కోడ్ లను పార్లమెంటులో ఉపసంహరించే వరకు సమైక్య ఉద్యమాలు కొనసాగిస్తామని అన్నారు .రైతు సంఘం రాష్ట్ర నాయకులు మా టూరు బాలరాజు మాట్లాడుతూ కార్పొరేట్ అనుకూల జాతీయ విత్తన బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఆందోళనలు కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలు ప్రజాస్వామిక వాదులు భాగస్వాములు కావాలని జనవరి 19న జరిగే కార్మిక కర్షక ఐక్యత దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభకు పాల్గొనాలని కోరారు. ఈ సభలో రైతు సంఘం జిల్లా నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు గోశిక కరుణాకర్, జీపు జాత నాయకులు చంద్రారెడ్డి, ముత్యాలు, రాగిరి కిష్టయ్య, ఆదిమూలనందీశ్వర్, బత్తుల దాసు, బొడ్డు అంజిరెడ్డి, ఆకుల ధర్మయ్య, పరిమి ధర్మారెడ్డి, బండారు నరసింహ, తూర్పునూరు మల్లేశం ,కొండే శ్రీశైలం, తడకమ్మోహన్, ఉస్కాపుల శ్రీనివాస్, కలకుంట్ల శివ, చీమకండ్ల శ్రీరాములు, నెలికంటి నరసింహ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## పోరు దీక్షను జయప్రదం చేయండి

తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 16)సూర్యాపేట:తెలంగాణ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 20వ తారీఖున హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద జరిగే కళాకారుల పోరుదీక్షను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమ



కళాకారుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కోటవీరస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ నందు రాష్ట్ర ఉపాధ్యక్షులు పేరాల యాదగిరి రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిరంజీవి తో కలిసి ఆయన పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఆటతో పాటతో ప్రజలను చైతన్యం చేసిన మాకు పాలకులు అన్యాయం చేశారని వ్యాఖ్యానించారు. సంస్కృతిక సారధిలో ఉద్యమ కళాకారులకు ఉద్యోగాల సాధనే లక్ష్యంగా హలో కళాకారుడా చలో ఇందిరాపార్క్ కళాకారుల పోరుదీక్షను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాముల కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కంకణాల అంజి, ములకలపల్లి సంతోష, కోశాధికారి మల్లెపాక లింగయ్య, సీనియర్ కళాకారులు మామిడి శ్రీను, జల్లా సువర్ణ, పొడపంగి దేవయ్య, ఐతబోయిన వెంకన్న, ఇరుగు వెంకన్న, కంచి సరిత, తదితరులు పాల్గొన్నారు.




## ఆకునూరు గ్రామ సభలో సమస్యలపై తీర్మానం.

ప్రజా గొంతుక చేర్యాల : మండలంలోని ఆకునూరు గ్రామంలో నెలకొన్న సమస్యలపై శుక్రవారం సర్పంచ్ కొమ్ము రవి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పలు సమస్యలపై తీర్మానం చేశారు. వార్డుల వారిగా సమస్యలను వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు గ్రామసభ దృష్టికి తీసుకురావడంతో పరిశీలించి సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం, వీధిలైట్లు, త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ షెట్టర్లు వేలం పాట నిర్వహిస్తామని, రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే దారిని వెడల్పు చేయాలని సభ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. తదితర సమస్యలపై గ్రామసభలో తీర్మానం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొయ్యడ సందీప్, ఉప సర్పంచ్ కడారి పల్లవి, వార్డు సభ్యులు నూనె శేఖర్, అందే లక్ష్మి, సూర అనిత, జూపల్లి కార్తీక్ రెడ్డి, తాటికొండ శేఖర్ యాదవ్, ఎండి.హైమద్, భూమని భాస్కర్, గణపురం బాల నరసమ్మ, సుంచు హేమ, మంతపురి భాగ్య, గ్రామ పెద్దలు పందిళ్ళ నర్సయ్య, వెలుగల రఘువీర్, అందే అశోక్, గడిపే బాల నరసయ్య, ముచ్చాల శ్రీనివాస్, అంగన్వాడి టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన జర్నలిస్టు రాంబాబు ను పరామర్శించిన టి.డబ్ల్యూ.జె.ఎఫ్."



సత్తుపల్లి,ఆర్ సి,జనవరి16 ప్రజా గొంతుక న్యూస్: ఇటీవల సత్తుపల్లి పట్టణంలోని రాణీ సెలబ్రేషన్ పంక్షన్ హాలు వద్ద జరిగిన అధికార పార్టీ కార్యక్రమంకు సంబంధించిన వార్త కవరేజ్ చేయడానికి వెళ్ళి రిటర్న్ అయి బయటకు వచ్చి బైక్ పై వస్తుండగా సత్తుపల్లి నుండి అతి వేగంగా వస్తున్న రేజర్ల గ్రామానికి చెందిన మల్లెల శ్రీనివాసరావు కారు డీ కొనడంతో సత్తుపల్లి ప్రజా గొంతుక దినపత్రిక రిపోర్టర్ నల్లశీటి రాంబాబు వెన్నుపూసకు కనిపించని బలమైన దెబ్బ తగిలి అక్కడిక్కడే కుప్ప కూలిపోగా అక్కడ ఉన్న కొందరు లేపి సత్తుపల్లి పట్టణంలోని రఘురామ్ ఆర్థోపెడిక్ ఆసుపత్రి కి తీసుకెళ్ళిన విషయం పాఠకులకు విదితమే.అనంతరం ఖమ్మం నగరంలోని వేద ఆసుపత్రిలో వైద్యం తీసుకొని తిరిగి రాంబాబు మండల పరిధిలోని సిద్దారం గ్రామంలో గల తన స్వగృహానికి వచ్చిన విషయం తెలుసుకున్న టిడబ్ల్యూజెఎఫ్ సత్తుపల్లి నేతలు మల్లూరు చంద్రశేఖర్ (తెలుగుగళం,నేటి ప్రజావాణి దినపత్రికల ఆర్ సి),ఆరెంపుల హరిబాబు(జాతీయవాణి దినపత్రిక)లు శుక్రవారం కలసి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేత,పెద్దలు రేజర్ల గ్రామ వాసి సుబ్బారెడ్డి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని న్యాయం కోసం వేచి చూస్తునన్నారు.సుమారుగా ఆరు నెలలపాటు విశ్రాంతి తీసుకోవాలని కుటుంబ పోషణ కష్టంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## కనుమ పండుగ సందర్భంగా మణి

### ధృవన్ తేజ్ కుటుంబంతో కైట్ సెలబ్రేషన్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- కనుమ పండుగ సందర్భంగా టీపీసీసీ డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ దశరథం తన అల్లుళ్లుమణి శరణ్ తేజ్,మణి ధృవన్ తేజ్,మణి వరుణ్ తేజ్లతో కలిసి గాలిపటాల వేడుకను ఉత్సాహంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయ పద్ధతిలో కైట్ సెలబ్రేషన్ చేసుకొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా దశరథం



మాట్లాడుతూ, పండుగలు కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని, యువత సంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. గాలిపటాల ఎగరవేతలో పిల్లలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అజయ్ కుమార్,మంగ, సునీత,లక్ష్మీ ప్రియ,మిల్కీ,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడాకారులకు బహుమతులను అందజేసిన మద్దెలబండ గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్

ప్రజాగొంతుక ప్రతినిధి మల్దకల్ మద్దెలబండ గ్రామంలో 2026 సంక్రాంతి పండుగ సందర్భంగా ఎం పి ఎల్ సీజన్ 6 క్రికెట్ టోర్నమెంట్ ప్రతి సంవత్సరంలాగే ఈసారి కూడ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ ను 12,13,14,15 తేదీలలో నిర్వహించడం జరిగింది. ఫైనల్ మ్యాచ్ లో గెలిచిన టీమ్ లకు ప్రైజ్ లను మొదటి బహుమతి దాతలు ఎం.తిమ్మప్ప గ్రామ సర్పంచ్ ఎం.బి.కిష్టన్న ఉప సర్పంచ్ చేతుల మీదుగా మొదటి ప్రైజ్ వీరాసవర్కర్ లయన్స్ టీం కు 15016 రూపాయలు ఇవ్వడం జరిగింది.రెండవ బహుమతి దాతలు కే.మురళి మాజీ ఎంపీటీసీ,బాపన్ బాయ్ చంద్రన్న గ్రీన్ కేర్ కంపెనీ చేతుల మీదుగా సెకండ్ ప్రైజ్ చత్రపతి శివాజీ టీం కు 10016 రూపాయలు మూడవ బహుమతి దాత కీర్తిశేషులు గౌళ్ళ నారాయణమ్మ గౌళ్ళ లక్ష్మన్న కుమారుడు పోలీస్ గోవిందు చేతుల మీదుగా మూడవ ప్రైజ్ సుభాష్ చంద్రబోస్ టీం కు 5016 రూపాయలు నాల్గవ బహుమతి దాత పి విక్రమ్ సింహచారి చేతుల మీదుగా భగత్ సింగ్ బ్లాస్టర్స్ టీం కు 3016 రూపాయలు ఇవ్వడం జరిగింది.సబ్ జూనియర్ క్రికెట్ క్రీడాకారులకు మొదటి ప్రైజ్ ఆర్ సి బి టీమ్ కు ఆలయ చైర్మన్ సిద్దు నాయుడు 1000 రూపాయలు అందజేశారు.అదేవిదంగా క్రీడాకారుల్లో ఉత్సాహం శారీరక మానసిక దృఢ సంకల్పం ఉండాలని కోరారు. అన్ని ప్రైజ్ లకు షీల్డ్ దాత ఎ జి స్టింగ్ బయో కంపెనీ శ్రీనివాస్ అందించారు.టీం మేనేజ్మెంట్ ఖర్చుల కోసం దాత లద్ది నర్సింహులు 5016 రూపాయలు మరియు గోరిమిల్లగుంత ఆంజనేయులు ఆర్ ఎం పి డాక్టర్ 2016 రూపాయలు ఇవ్వడం జరిగింది.క్రికెట్ టెన్నిస్ బాల్స్ దాత అగ్గి రామాంజనేయులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ 1516 రూపాయలు ఇవ్వడం జరిగింది.క్రికెట్ ప్లేయర్స్ అందరికి టీ షర్ట్ దాతలుగా 1.వి బి పెద్ద వీరన్న వైస్ ఎంపీపీ 2.అయ్యప్ప 7వ వార్డ్ 3.కిషోర్ కృషి ధన్ ట్రేడర్స్ మల్దకల్ 4.తిప్పన్న పోలీస్ మరియు లక్ష్మీపతి ఇప్పించడం జరిగింది.కావున ఈ క్రికెట్ టోర్నమెంట్ కు సహకరించిన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, మాజీ సర్పంచ్ లు, మాజీ ఉప సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు, గ్రామ పెద్దలు, యువకులకు టోర్నమెంట్ విజయవంతం చేసినందుకు క్రీడాకారులందరూ ధన్యవాదములు తెలియజేశారు.







RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం17 జనవరి2026

# కామ్రేడ్ పనికెర లింగయ్య జీవితం భావితరాలకుఆదర్శం

ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న




ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 16)సూర్యాపేట:తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నకిరేకల్ మాజీ సమితి అధ్యక్షుడుఎం సి పి ఐ యు నల్లగొండ జిల్లా నాయకుడు. అమర జీవి కామ్రేడ్ పనికెర లింగయ్య కామ్రేడ్ పనికెర లింగయ్య జీవితం భావితరాలకు ఆదర్శమని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న అన్నారు. మూడవ వర్ధంతి సందర్భంగా ఎం సి పి ఐ యుసూర్యాపేట జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ శాలిగౌరారం మండలం గురజాల గ్రామం లోకామ్రేడ్ లింగయ్య మూడవ వర్ధంతి సందర్భంగా వారి యొక్క 40 ఫీట్ల స్థూపం నిలువెత్తు విగ్రహానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకన్న పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. లింగయ్య గురజాల గ్రామంలో హరిజన కుటుంబంలో జన్మించి చిన్నతనం నుండి కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితుడై ఎర్రజెండ చేతబట్టి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి మాజీ ఎంపీ కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్. నంద్యాల శ్రీనివాస్ రెడ్డి కామ్రేడ్ కృష్ణమూర్తి దళములో కొరియర్ గా పనిచేస్తూ కామ్రేడు నర్ర రాఘవరెడ్డి సహకారంతో నకిరేకల్ సమితి అధ్యక్షులుగా ఎన్నికై. దొరలకు భూస్వాములకు దోపిడీదారులకు వ్యతిరేకంగా పేదశ్రీ ప్రజల పక్షాన నిలబడి సీలింగ్ భూమి పోరంబోకు పంచరాయి భూములను పేద ప్రజలకు పంచి. ప్రజల తరఫున నిలబడిన ప్రజానాయకుడు లింగయ్య కొనియాడారు.ఎం సి పి ఐ యు. సూర్యాపేట జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ మాట్లాడుతూ సామాజిక న్యాయ అంశంపై 1996లో ఉమ్మడి నల్గొండ జిల్లాలో .సిపిఐఎం పార్టీలో ఏర్పడిన సంక్షోభం సందర్భంగా సిపిఎంబిఎన్ పార్టీని స్థాపించినప్పుడు లింగయ్య గారు భీమిరెడ్డిగారి తో వచ్చారని 1997 డిసెంబర్ 2న సూర్యాపేటలో లక్ష మందితో జరిగిన సామాజిక న్యాయ సభ జయప్రదం చేయటంలో లింగయ్య గారి పాత్ర అమోఘమనినజీర్ గుర్తు చేశారు. 2000 సంవత్సరం జనవరి రెండో తేదీన సిపిఎం బి ఎన్ పార్టీని అసెంబ్లీ టైగర్ ఎం సి పి ఐ వ్యవస్థాపకులు. అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ స్థాపించిన ఎం సి పి ఐ పార్టీలో విలీనం చేసినప్పుడు లింగయ్య గారు భీమిరెడ్డి తో పార్టీలో చేరారు.2000 సంవత్సరములు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో నకిరేకల్ శాసనసభ నుంచి మహాజన ఫ్రెంట్ బలపరిచిన ఎం సి పి ఐ యు అభ్యర్థిగా పోటీ చేశారని చెప్పారు. 2023 జనవరి 15వ తేదీన అనారోగ్యంతో బాధపడుతూ వారి యొక్క చిన్న కుమారుడు పనికెర కృష్ణ వద్ద లింగయ్య మరణించారని వారి మరణం ఎం సి పి ఐ యు పార్టీకి వామపక్ష ఉద్యమానికి తీరని లోటని తెలిపారు.పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారం రావాలంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లు ఏకం కావాలని తద్వారానే పనికెర లింగయ్య కి నిజమైన నివాళిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమారుడు పనికెర కృష్ణ, కోడలు విజయనిర్మల, మనవడు రాజు, కోక ఎల్లయ్య, గురజాల గ్రామ సర్పంచ్ ఎర్ర రోజా సుధాకర్, ఉపసర్పంచ్ ముత్యాల ఉపేందర్, సిపిఎం మండల కార్యదర్శి మల్లయ్య, గురజాల గ్రామ వార్డు సభ్యులు కోక లింగయ్య, కోక రవి, వెంపటి, కోక యాదయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు కోక సాయి, సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి బైరబోయిన వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గూని వెంకటయ్య, గ్రామ పెద్దలు దాసరి వీరస్వామి, కోక సైదులు, కోక హరిబాబు, ఉమ్మల్ రెడ్డి దేవి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# మద్దూరు రామాలయంలో ఘనంగా గోమాత పూజ.

(ప్రజాగొంతుక. రిపోర్టర్. బాలకృష్ణ)జనవరి 16::మద్దూరు(దూల్మిట్ట) కనుమ పండుగ సందర్భంగా శుక్రవారం మద్దూరు మండలం రామాలయంలో గ్రామ ఆలయ అర్చకులు పానుగంటి తిరుపతి అధ్వర్యంలో శ్రీకృష్ణ, గోపూజలు గో అష్టోత్తర నామాలను చదువుతుండగా పూజలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.



తదుపరి భక్తులు "గోవిందా, గోపాలా" అంటూ నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఆలయంలో ప్రత్యేకంగా పండ్లు ఫలాలను నైవేద్యంగా పెట్టి గోవులకు తినిపించారు. ఈ సందర్భంగా గోమాతకు , స్నానం చేయించి, పుష్పమాలతో అలంకరించి, భక్తిశ్రద్ధలతో హారతి ఇచ్చారు. గోవు చుట్టూ భక్తులు ప్రదక్షిణలు చేస్తూ శాంతి, సమృద్ధి కలగాలని కోరుకున్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ పూజ కార్యక్రమంలో బాగంగా ఆలయ అర్చకులు మాట్లాడుతు, గోమాతను పూజిస్తే ముక్కోటి దేవతారాధన చేసిన ఫలం లభిస్తుందని అన్నారు. గోమాత పూజలో పాల్గొనడం వలన సకల ఐశ్వర్యాలు కలుగుతాయని, ధార్మికంగా గోసేవ ప్రాముఖ్యత అపారమని భక్తులకి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు సావిత్రి, పద్మ, మంజుల, నరసమ్మ, అరుణ, వరలక్ష్మి, శ్రావణి, రమ, రవళి, స్వప్న, మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ తొమ్మిది నెలలుగా నిరంతర సేవలు.. ఇకపై ప్రజా పోరాటాలకు సిద్ధం పదవి ఉన్నా లేకున్నా ఎప్పుడూ ప్రజల మధ్యే ఉంటా



ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రాంతీయ అభివృద్ధి కోసం ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ స్పష్టం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గడిచిన తొమ్మిది నెలలుగా ఏప్రిల్ 14, 2025 అంబేద్కర్ జయంతి నుంచి జిల్లాలో విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ తరపున నిరంతర సామాజిక సేవలు అందిస్తున్నని తెలిపారు. కేవలం సేవా కార్యక్రమాలతోనే అన్ని సమస్యలు పరిష్కారం కావని, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రభుత్వాలను ప్రశ్నించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు చేరువగా ఉండి సమస్యలు పరిష్కరించేందుకు చౌటుప్పల్‌లో త్వరలో ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తామన్నారు.ఇటీవల నాంపల్లి మండలం దామెర గ్రామాన్ని సందర్శించినప్పుడు అక్కడ గత పదేళ్లుగా దామెర గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ వచ్చి 12 ఏళ్లు గడుస్తున్నా, ఇంకా ఫ్లోరోసిస్ భూతం జిల్లాను వదలడం లేదన్నారు.నేటికీ ఫ్లోరోసిస్ నీటితోనే పంటలు పండుతున్నాయంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు.ఎంతోమంది అర్హులైన వృద్ధులకు కనీసం పెన్షన్లు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల సాధన కోసం అండగా ఉంటానని తెలిపారు. మీ ఊరిలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారం కోసం అవసరమైతే అధికారులతో, ప్రజాప్రతినిధులతో మాట్లాడతానని, ఒకవేళ ప్రభుత్వం స్పందించని పక్షంలో ప్రజల తరపున పోరాటం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల కోసం నేను ఎక్కడి దాకైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. నా శక్తి మేరకు సమస్యలను పరిష్కరిస్తా లేని పక్షంలో ప్రభుత్వం నుండి సాధించుకునే వరకు పోరాడుదామని తెలిపారు.మన బతుకులు బాగుంటేనే, మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందన్నారు.రాజకీయ పదవి ఉన్నా లేకున్నా,ఎప్పుడూ ప్రజల మధ్యే ఉంటానని ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. ఎన్నికల్లో గెలిచిన నాయకులు ఐదేళ్ల పాటు వారి సొంత ప్రయోజనాల కోసం, వారి అభివృద్ధి కోసమే చూసుకుంటున్నారు తప్ప, ఓట్లేసిన ప్రజల కోసం ఏమీ చేయడం లేదని ఆరోపించారు.



# మేడారం భక్తులకు టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక సేవలు .

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 16 జనవరి 2026.మేడారం భక్తులకు టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక సేవలు అందించాలని నిర్ణయించింది. మేడారం సమ్మక్క-సారలమ్మ భక్తుల కోసం టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక సేవలను అందుబాటులోకి తెచ్చింది. ఈ నెల 28 నుండి 31వ తేదీ వరకు జరుగనున్న సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా, వివిధ కారణాల వల్ల మేడారం వెళ్లలేని భక్తుల ఇంటి వద్దకే బంగారం ప్రసాదాన్ని చేర్చేందుకు టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ ప్రణాళికలు సిద్ధం చేసింది. దేవాదాయ శాఖ సహకారంతో, బంగారం ప్రసాదం ప్యాకెట్లో దేవతల ఫోటోతో సహా బెల్లం, పసుపు ,కుంకుమ వస్తువులు అందజేయబడతాయిదీనికి గానూ భక్తులు రూ.299/- చెల్లించాల్సి ఉంటుంది. టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కౌంటర్లలో బుక్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు 040-69440069, 040-23450033 నంబర్లలో సంప్రదించవచ్చు.

# గోల్డ్ మెడల్ సాధించిన యువకుడిని

## అభినందించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 16 జనవరి 2026.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామానికి చెందిన యువకుడు భూక్య ప్రకాష్ కటక్ లో జరిగిన జూనియర్ నేషనల్ ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాధించి స్వగృహానికి చేరుకున్న యువకుడిని , ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా యువకుడిని శాలువా కప్పి అభినందించారు.రానున్న రోజుల్లో యువకుడు క్రీడల్లో రాణించాలని అన్ని విధాలుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ , మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ , గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ , మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్ , నాయకులు లక్ష్మణ్ నాయక్ , బాధవత్ వీరు నాయక్, భూక్య శ్రీనివాస్ , లావుడ్యా వెంకన్న , తేజవత్ శివ , యువకుడి తల్లి దండ్రులు స్వరూప - రవి , భూక్య రాజేందర్, దినాకర్ , భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన రాజకీయ నాయకుడు జైపాల్ రెడ్డి

## -- తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ మెంబర్ డా. చారకొండ వెంకటేష్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- మాజీ కేంద్రమంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత ఎస్. జైపాల్ రెడ్డి ఒక ఆదర్శ రాజకీయ నాయకుడని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ మెంబర్ డా. చారకొండ వెంకటేష్ పేర్కొన్నారు. జైపాల్ రెడ్డి 84వ జయంతి సందర్భంగా శుక్రవారం పీవీఎన్ఆర్ మార్గ్‌లోని స్ఫూర్తిస్థల్ జైపాల్ రెడ్డి స్మారకం వద్ద పలువురు రాజకీయ నేతలు, ప్రముఖులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా. చారకొండ వెంకటేష్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రిగా దేశానికి విశేష సేవలు అందించిన మహానాయకుడు జైపాల్ రెడ్డి అని కొనియాడారు. లోక్‌సభలో ఆయన ప్రదర్శించిన ప్రతిభకు గాను ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకున్నారని గుర్తు చేశారు. తమ ప్రాంత అభివృద్ధికి కూడా ఆయన ఎంతో దోహదపడ్డారని తెలిపారు.విలువలతో కూడిన రాజకీయాన్ని ప్రజలకు చూపించిన వ్యక్తి జైపాల్ రెడ్డి అని పేర్కొంటూ, ఆయన చేసిన సేవలను ఎప్పటికీ మరువలేమన్నారు. జైపాల్ రెడ్డి స్మృతులు ఎల్లప్పుడూ తమ మధ్య నిలిచే ఉంటాయని చెప్పారు. మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి ఒక సెక్యులర్ లీడర్‌గా దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన కీలక పాత్ర పోషించారని, సెంట్రల్ క్యాబినెట్ మినిస్టర్‌గా క్రియాశీలకంగా వ్యవహరించి ప్రజాసేవకు అంకితమయ్యారని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ మెంబర్ డా. చారకొండ వెంకటేష్ తెలిపారు.

# నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు

జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావునిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.జిల్లా ఇంచార్జి కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి జనవరి 18న జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనపై అధికారిక సమాచారం, మినెట్ టు మినెట్ షెడ్యూల్ వచ్చే లోపు అవసరమైన సన్నద్ధత ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.జనవరి 18న ఉదయం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి మద్దులపల్లి హెలిప్యాడ్ లో ల్యాండ్ అయి జెఎన్టియు కళాశాల భవన నిర్మాణానికి మున్నేరు నుండి పాలేరు లింక్ కెనాల్ కు శంకుస్థాపనలు, నూతన మార్కెట్ యార్డు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల కూసుమంచి 100 పడకల ఏరియా ఆసుపత్రి ప్రారంభోత్సవ పైలాన్ ల ఆవిష్కరణ అనంతరం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు జరగాలని ముఖ్యమంత్రి కాన్వాయ్ లో వినియోగించే వాహనాలను ముందస్తుగానే చెక్ చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలలో పూర్తి బందోబస్తు ఉండాలని, అవసరమైన అగ్నిమాపక వాహనాలు, అంబులెన్స్ లు ఏర్పాటు చేయాలని అన్నారు.అబశ్రీశ్రీ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నర్సింగ్ కళాశాల సర్దార్ పటేల్ స్టేడియం వద్ద హెలీ ప్యాడ్ ను డిజిసిఏ స్టాండర్డ్ ప్రకారం ఏర్పాటు చేయాలని అక్కడ ఫైర్ వాహనం సిద్ధంగా ఉంచాలని అన్నారు. జిల్లాలోని సీనియర్ వైద్యులతో కూడిన బృందాన్ని ప్రోటోకాల్ ప్రకారం 108 వాహనంతో సహా ముఖ్యమంత్రి కాన్వాయ్ లో సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న అతిథి గృహాలను పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంచాలని ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నాణ్యమైన స్నాక్స్ అందజేయాలని, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సర్టిఫై చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విధులు నిర్వహించే అధికారులకు ప్రత్యేకమైన ఐడి కార్డులు అందించాలని, మీడియాతో సమన్వయం చేసుకుంటూ మంచి కవరేజ్ వచ్చే విధంగా చూడాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి బ్రీఫ్ నోట్స్ శాఖల వారిగా అధికారులు తయారు చేసి సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కారుమంచి శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# తండ్రి కల .కొడుకు సంకల్పం సాకారం



సీఐఎస్ఎఫ్‌లో ఉద్యోగం సాధించిన అశ్వాపురం ప్రజా గొంతుక న్యూస్ జనవరి/17మండల పరిధిలో గలమొండికుంట యువకుడు జిల్లేపల్లి శరణ్గ్రామీణ యువతకు ఆదర్శంగా నిలుస్తూ, మొండికుంట గ్రామానికి చెందిన యువకుడు జిల్లేపల్లి శరణ్ సెంట్రల్ ఆర్మడ్ పోలీస్ ఫోర్స్ లో భాగమైన (సీఐఎస్ఎఫ్)లో ఉద్యోగం సాధించడం గర్వకారణంగా మారింది.శరణ్ తండ్రి జిల్లేపల్లి గోవర్ధనా చారి వృత్తిరీత్యా పురోహితుడిగా, అదే సమయంలో దాదాపు 30 సంవత్సరాల పాటు విలేకరిగా పనిచేస్తూ సమాజానికి సేవలందించారు. నిజం, న్యాయం, క్రమశిక్షణ వంటి విలువలను జీవిత పునాదులుగా తీసుకుని, సమాజంలో మార్పు రావాలన్న తపనతో ఆయన సాగిన ప్రయాణం అనేక మందికి ప్రేరణగా నిలిచింది.తన జీవితంలో ఎదుర్కొన్న కష్టాలు, విలేకరిగా చూచిన అన్యాయాల నేపథ్యంలో, తన కుమారుడిని పోలీసు శాఖలో సేవ చేసే బాధ్యతాయుతమైన వ్యక్తిగా చూడాలన్నదే గోవర్ధనా చారి కల. ఆ కల వెనుక అధికార ఆశ కాదౌ సమాజానికి సేవ చేయాలన్న తండ్రి తపన మాత్రమే ఉంది.కాల పరిస్థితులు, జీవన పరిణామాల వల్ల తండ్రి--కొడుకుల మధ్య శారీరక దూరం ఏర్పడినప్పటికీ, తండ్రి బోధనలు, విలువలు మాత్రం శరణ్ హృదయంలో బలంగా నాటుకుపోయాయి. తండ్రి చూపిన మార్గం, తల్లి చేసిన త్యాగాలు, గ్రామీణ జీవితం నేర్పిన క్రమశిక్షణ--- అన్ని కలిసి శరణ్ విజయానికి పునాదులయ్యాయి.ఎంతో కష్టపడి చదువుతూ, అనేక పోటీ పరీక్షలను ఎదుర్కొని, అచంచల సంకల్పంతో ముందుకు సాగిన శరణ్ చివరకు .సెంట్రల్ ఆర్మడ్ పోలీస్ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్)లో ఉద్యోగాన్ని సాధించాడు.ఇది కేవలం ఒక ఉద్యోగం మాత్రమే కాదు.ఇది మొండికుంట గ్రామానికి వచ్చిన గర్వకారణం.ఇది ఒక తండ్రి కలకు వచ్చిన మరో రూపం.యూనిఫాం మారిందౌకానీ సేవ మారలేదు.పోలీస్ శాఖలో చూడాలనుకున్న తండ్రి కల,కుమారుడి రూపంలో సాకారమైంది.ఈ విజయం వెనుక తండ్?




## అధికారుల నిర్లక్ష్యమా.. పాలకులకు పట్టింపు లేదా?

# పంచాయతీల జనాభా ఎంత?

అశ్వాపురం ప్రజా గొంతుక న్యూస్ జనవరి/17 15 వ షెడ్యూలు లో వచ్చే నిధులూ ఎవరి ఖాతాలో . సరిదిద్దే చర్యలు లేవా?. అశ్వాపురం: మండల పరిధిలో గలమల్లెల మడుగు గ్రామ పంచాయతీ అతి పెద్ద పంచాయతీ కానీ అధికారుల తప్పిదం లేక పాలకుల నిర్లక్ష్యం వలన మల్లెల మడుగు గ్రామపంచాయతీకి జనాభా లెక్క ప్రకారం 5400 మంది కానీ పంచాయతీకి 1500 మందికి మాత్రమే జనాభా లెక్క ప్రకారం నిధులు రావడం జరుగుతుంది మిగిలిన నిధులు పక్కనే ఉన్న మొండికుంట పంచాయతీకి జమ అవుతుండడంతో మల్లెల మడుగు పంచాయితీ పేరుకు మాత్రమే మేజర్ పంచాయతీ నిధులు మాత్రం మొండికుంట పంచాయతీకి జమ అవుతుండడంతో మల్లెల మడుగు పంచాయతీలో నిధులు లేక గ్రామ అభివృద్ధి కుంటుపడుతుంది. అంగన్వాడీలు సర్వే చేసిన ప్రకారం మల్లెల మడుగు గ్రామ జనాభా 5400 కానీ మల్లెల మడుగు పంచాయతీకి వచ్చే నిధులు 1500 కు మాత్రమే దీనివలన మల్లెలమడుగు అభివృద్ధి నిధులు లేక అభివృద్ధి జరగట్లేదని అధికారుల తప్పిదానికి మల్లెల మడుగు గ్రామపంచాయతీ ప్రజలు నష్టపోతున్నారని ఇప్పటికైనా పాలకులు స్పందించి కలెక్టర్ డిపిఓ లను నూతనంగా ఎంపికైన సర్పంచ్ మచ్చ నరసింహారావు దీని పై దృష్టి పెట్టీ మన నిధులు మనకు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి దండి రాములు రెండో వార్డు నెంబర్ మాట్లాడుతూ అన్నారు



## రామచంద్ర గూడెం బీజేపీ గ్రామ శాఖ (బూత్ ) అధ్యక్షుడి ఎన్నిక

ప్రజాగొంతుక న్యూస్/లింఘాల ఘనపురం: భారతీయ జనతా పార్టీ లింగాల ఘనపురం మండల పార్టీ అధ్యక్షులు కొండబోయిన సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం రామచంద్ర గూడెం గ్రామ బీజేపీ పార్టీ నూతన గ్రామ శాఖ (బూత్ )అధ్యక్షులు గా సాయిరెడ్డి అంజి రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామచంద్రగూడెం గ్రామ మాజీ అధ్యక్షులు పరుశరాములు,రామ్ రెడ్డి ,మహేష్,సతీష్,విగ్నేష్, మల్లేష్,శివ కుమార్,వెంకట్ రెడ్డి,రాజి రెడ్డి,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ స్పందనతో కాలువ తూము సమస్యకు పరిష్కారం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లె గ్రామ పరిధిలోని మెయిన్ కెనాల్ డి--86 సమీపంలో ఉన్న 39/1 ఎల్ ఫీల్డ్ ఛానల్ తూముకు భారీ గుంత పడడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. ఈ సమస్యను ఎస్సారెస్పీ అధికారులు గమనించి వెంటనే గ్రామ సర్పంచ్ పిట్టల రవికుమార్ దృష్టికి తీసుకురాగా ఆయన ఆలస్యం చేయకుండా స్పందించారు.రైతుల సాగునీరు ఇబ్బందులకు గురికాకుండా చూడాలనే ఉద్దేశంతో సర్పంచ్ రవికుమార్ జెసిబి యంత్రాన్ని ఏర్పాటు చేసి గుంతను పూర్తిగా పూడ్చివేయించారు. కాలువకు జరిగిన నష్టాన్ని సకాలంలో సరిచేయడం వల్ల సాగునీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ అధికారులు, శివరాజు గారు, ఏఈలు, లస్కర్లు తదితరులు పాల్గొని మరమ్మతు పనులను పర్యవేక్షించారు.గ్రామంలో ఈ సమస్య పరిష్కారంపై రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారం చూపడమే తన బాధ్యత అని సర్పంచ్ రవికుమార్ తెలిపారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు గ్రామంలో మరింత కొనసాగుతాయని ఆయన వెల్లడించారు.

## ఓదెల తహసీల్దార్ కార్యాలయంలో 'అరైవ్ అలైవ్ణ అవగాహన కార్యక్రమం




ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల తహసీల్దార్ కార్యాలయంలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో 'అరైవ్ అలైవ్ణ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ధీరాజ్ కుమార్, ఎస్సై దీకొండ రమేష్, పాల్గొని మాట్లాడుతూ, రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనేనని తెలిపారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించాలి అని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నారని హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి తహసీల్దార్‌తో పాటు ఎంపీడీఓ, ప్రభుత్వ వైద్యులు, ఓదెల డీటీ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల సిబ్బంది హాజరై రోడ్డు భద్రతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, తమ ప్రాణాలను అలాగే ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.




## సంక్రాంతి వేళ దొంగల బీభత్సం..

# ఇల్లు తాళం పగలకొట్టి 26 తులాల వెండి చోరీ.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)జనవరి16::మద్దూరు(దూల్మిట్ట) గుర్తుతెలియని దొంగలు ఇంటి తాళం పగలగొట్టి 26 తులాల వెండి దొంగలించబడిన ఘటన, సిద్దిపేట జిల్లా స్థానిక దూల్మిట్ట మండలం(గ్రామం)లో చోటుచేసుకుంది. మద్దూరు ఎస్సై ఎండి ఆసిఫ్ తెలిపిన వివరాల ప్రకారం, దూల్మిట్ట గ్రామ నివాసి నాచనోగి రాజయ్య శుక్రవారం ఉదయం 10 గంటల సమయాన బయటకు వెళ్లి ఇంటికి వచ్చి చూసేసరికి ఇల్లు తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న 26 తులాల వెండి గుర్తుతెలియని దొంగలు దొంగతనానికి పాల్పడినారని, తదుపరి వెంటనే రాజయ్య మద్దూరు పోలీస్ స్టేషన్ కు చేరుకుని జరిగిన విషయాన్ని ఎస్ఐకి తెలియజేసి దరఖాస్తు ఇవ్వగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు. క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరిస్తామని మద్దూరు ఎస్సై ఎండి ఆసిఫ్ అన్నారు.

## మడక గ్రామంలో ముగ్గుల పోటీలు ఘనంగా



ప్రజా గొంతుకు ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం మడక గ్రామంలోని శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయం సమీపంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సర్పంచ్ ఆవాల ప్రసాద్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శిస్తూ రంగురంగుల ముగ్గులతో ఆలయ పరిసరాలను అందంగా ముస్తాబు చేశారు. సంప్రదాయ పండుగ వాతావరణం నెలకొని గ్రామం పండుగ శోభతో వెలిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మహిళల ప్రతిభను వెలికి తీస్తాయని అన్నారు. గ్రామీణ సంప్రదాయాలను కాపాడుతూ పండుగలను ఐక్యతతో జరుపుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన నేదునూరి సంధ్యకు మొదటి బహుమతి, కునారపు కవితకు ద్వితీయ బహుమతి, దాసరి సృజనకు తృతీయ బహుమతి చీరల రూపంలో అందజేశారు. అదేవిధంగా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కన్సోలేషన్ ప్రైజ్‌లు అందజేసి ప్రోత్సహించారు. కార్యక్రమం చివర్లో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు సర్పంచ్ ఆవాల ప్రసాద్‌ను అభినందించారు. గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని వారు ఆకాంక్షించారు.



## జీలకుంట ఎల్లమ్మ దేవాలయ

### దొంగతనంపై గ్రామ సర్పంచ్ తీవ్ర ఆందోళన

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం జీలకుంట గ్రామంలో ఉన్న గ్రామ దేవత శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో ఇటీవల జరిగిన దొంగతన ఘటనపై గ్రామ సర్పంచ్ రాగిడి మంగా శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. దేవాలయం అంటే భగవంతుడి నివాసమని, హిందూ ధర్మానికి అది ఆధారం, ఆలంబన అని తెలిపారు. అలాంటి పవిత్రమైన దేవాలయాలపై దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు.గ్రామాన్ని కాపాడే గ్రామ దేవత ఎల్లమ్మ దేవాలయంలోనే దొంగతనం జరగడం చిన్న విషయంగా చూడలేమని అన్నారు. ఎల్లమ్మ దేవతకు సంబంధించిన బంగారం దోపిడికి గురై, ముక్కుపుడకలు, పుస్తెలు, మట్టెలు వంటి ఆభరణాలను దుండగులు అపహరించడం ఆందోళన కలిగించే విషయమని తెలిపారు.దేవాలయం గ్రామానికి దూరంగా ఉండటంతో అక్కడ సీసీటీవీ కెమెరాలు లేవని, దీన్ని ఆసరాగా తీసుకుని దుండగులు ఈ ఘటనకు పాల్పడ్డారని అనుమానం వ్యక్తం చేశారు. గుడులను, బడులను, ప్రభుత్వ ఆస్తులను రక్షించడం పోలీసుల బాధ్యతతో పాటు గ్రామస్తులందరి బాధ్యత కూడా అని సర్పంచ్ అన్నారు.ఈ దొంగతనంపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి, దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని గ్రామస్తుల తరఫున డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను కోరారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం17 జనవరి2026

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బండి సుధాకర్ గౌడ్



**ప్రజా గొంతుక వర్ధన్నపేటఐనవోలు,** జనవరి 16, :మృతుని కుటుంబాన్ని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు. ఐనవోలు మండలం పంతిని గ్రామానికి చెందిన మేకల గట్టయ్య ఇటీవల మృతి చెందాడు.సమాచారం తెలుసుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి మరియు స్పోక్ పర్సన్ బండి సుధాకర్ గౌడ్ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. కష్ట కాలంలో ఆర్థిక సహాయం అందజేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ కు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంతిని మాజీ ఉపసర్పంచ్ బండి మహేందర్ గౌడ్, మండల నాయకులు చిర్ర శ్రీనివాస్, బండి రమేష్, కంకర శ్రీనివాస్, దంసాని ఎల్ల కుమారి, బరిగల స్వామి, 11వ వార్డు నెంబరు చిర్ర శ్రీధర్, మేకల సుధాకర్,మేకల రాకేష్, జన్ను అఖిల్, ఇజ్జగిరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిక్షణం గ్రామ అభివృద్ధి కోసమే...

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** ప్రతిక్షణం గ్రామ అభివృద్ధి కోసమే కృషి చేస్తామని, గ్రామంలో ప్రధానంగా ఉన్న నీళ్ల సమస్యను పరిష్కరిస్తున్నామని సర్పంచ్ పేరబోయిన కళ్యాణి పరుశురాములు అన్నారు.గోపాల్ నగర్ ఆరో వార్డులో నీళ్ల సమస్య ఉందని తెలుసుకుని గోపాల్ నగర్ లో ఉన్న బోరులో కొత్త మోటర్ తీసుకొచ్చి నీళ్ల సమస్య తీర్చిన సర్పంచ్ పేరబోయిన కళ్యాణి పరుశరాములు కి ప్రత్యేకంగా ఆ వీధిలో ఉన్న ప్రజలందరూ సంతోషంతో హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతల కర్ణాకర్, తాజా మాజీ సర్పంచ్ పర్వతం మధు ప్రసాద్,మాజీ వార్డు సభ్యులు బొమ్మ నర్సింలు , వార్డు సభ్యులు వద్ది క్రాంతి కుమార్, తుర్పాటి జానీ, పోచంపల్లి శివకుమార్,బిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం







**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం**ఏదైనా పనిమీద ఇంటి నుంచి బయలుదేరిన వాహనదారుడు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడం లేదా తిరిగి ఇంటికి చేరుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి పురపాలక సంఘం ఉద్యోగులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వుల మేరకు, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనేనని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు మరియు ఇతర నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు. ఇవి చిన్న నియమాలుగా కనిపించినప్పటికీ ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే కీలక భద్రతా చర్యలని వివరించారు. అధిక వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర అలవాట్లను పూర్తిగా నివారించాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు నియమాలను పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.'అరైవ్ అలైవ్' కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమేనని, ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగులు ముందుగా రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని డీసీపీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, మునిసిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, పెద్దపల్లి సీఐ కె. ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సీఐ బి. అనిల్ కుమార్, పెద్దపల్లి టౌన్ ఎస్ఐ జె. లక్ష్మణ్ రావు, పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేశిరెడ్డిపల్లిలో ఘనంగా ముగ్గుల పోటీలు..



**ప్రజా గొంతుకబచ్చన్నపేట మండలంలోని** కేశిరెడ్డిపల్లి లో నీల క్లిక్ (వీడియో, ఫోటోగ్రఫీ) వ్యవస్థాపకుడు నీల రాజు ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలను పురస్కరించుకుని ముగ్గుల పోటీలను శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సర్పంచ్ ఆరె రవి కుమార్, ఉప సర్పంచ్ చింతల రాజు లు హాజరయ్యారు. నీల క్లిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ పోటీల్లో యువతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాల్గొన్న మహిళలు రంగురంగుల ముగ్గులతో ఆకట్టుకున్నారు. సంప్రదాయ కళలను పరిరక్షించడంతో పాటు, మహిళల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ పోటీలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. పోటీలకు మంచి స్పందన లభించగా, ఉత్తమ ముగ్గులు వేసిన వారికి బహుమతులు అందజేశారు. చేతబడి, మూఢనమ్మకాలు గురించి వేసిన ముగ్గు పలువురుని ఆకట్టుకుంది. మొదటి బహుమతి ఎస్. శ్రావ్య, ఎండి, అష్యు, ద్వితీయ బహుమతి నీల కావేరి, శృతి, తృతీయ బహుమతి కర్ణాల నిహారిక, శ్రావ్య, చిన్నారుల విభాగం నుండి మొదటి బహుమతి సముద్రాల లాస్య, దామెర వైష్ణవి, ద్వితీయ బహుమతి బుర్రి నందిని, సృజన, తృతీయ బహుమతి నందిని, నిత్య శ్రీ, మూఢనమ్మకాలు పై ప్రదర్శించిన ముగ్గుకు ప్రత్యేక బహుమతి ప్రశాంత్, అభిలాశ్ లకు అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు పంపిణీ చేశారు. న్యాయ నిర్ణేతలుగా మామిడాల ప్రభాకర్, బైరగొని అంజూమ్, బిపివో సుమ, బందెల రమ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వేణు గోపాల్, మహేష్, అరుణ, తిరుపతి, నర్రా భాస్కర్, ఇమ్మడి ప్రభాకర్ రెడ్డి, నీల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.






## సర్పంచ్, ఉప సర్పంచ్ లను సన్మానించిన 2001 -02 బ్యాచ్ పూర్వ విద్యార్థులు..

**బచ్చన్నపేట, జనవరి16,** బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డిపల్లి లో సర్పంచ్ ఆరె రవి కుమార్, ఉప సర్పంచ్ చింతల రాజులను 2001 - 02 ఎస్సెస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు మర్యాదపూర్వకంగా సన్మానించారు. గ్రామంలో విద్య, పారిశుధ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి సర్పంచ్, ఉపసర్పంచ్‌లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిక్కల ఆగం రెడ్డి, నీల రాజు, ఇమ్మడి ఉదయ్ రెడ్డి, చల్ల కరుణాకర్ రెడ్డి, ఇమ్మడి సిద్దారెడ్డి, చొప్పరి కృష్ణ, దామెర రాజు, దామెర పర్శారాములు తదితరులు పాల్గొన్నారు.